



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 10, సెప్టెంబర్, 2025





# మృత్యుకుహారమైన మిషన్ భగీరథ సంపు

- ఒకరికి తీవ్ర అస్వస్థత
- సంపులో విషవాయువు ఏర్పడిందంటున్న ప్రజలు
- కన్నీరుమున్నీరయ్యిన కుటుంబ సభ్యులు

## సంపులో దిగి ముగ్గురు మృతి

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** మిషన్ భగీరథ సంపు మృత్యుకుహారమై ముగ్గురిని బలిగొన్నది. ఈ విషాద సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో మంగళవారం జరిగింది. మండల పరిధిలోని ఉంజుపల్లి గ్రామ శివారులో మిషన్ భగీరథ ఆధ్వర్యంలో ఒక ప్రైవేటు గుత్తేదారు నిర్మిస్తున్న సంపులో ఒక అడుగు మేర నిలిచిన నీళ్లను బయటికి తోడేందుకు సంపులోకి దిగిన నిర్మాణ కూలీలు శ్వాస ఆడక మృతి చెందారు. సంపు పైభాగాన స్లాబ్ వేయడానికి ఏర్పాట్లు చేసి లోపల ఉన్న నీరు తీసేందుకు లింగాపురం పాడుకు చెందిన దినసరి కూలీ నీలం తులసి రామ్ సంపులోకి దిగి శ్వాస ఆడక అస్వస్థతకు గురి అవ్వడం గమనించి అక్కడే ఉన్న మిగతా నిర్మాణ కూలీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెరవలికి చెందిన తాడిగడప ఇస్సాకు, కాకినాడకు చెందిన అన్నారి అప్పలరాజు, ఉంజుపల్లి గ్రామస్తుడు కాకా మహేష్‌లు తులసీరామ్ ను కాపాడడానికి సంపలోకి దిగగా వారు కూడా అస్వస్థతకు గురవడంతో అక్కడే ఉన్న మిషన్ భగీరథ ఏఈ, గ్రామస్తులు కలిసి వారిని బయటికి తీశారు. 2లో..



# ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా మధిర
- ఎర్రుపాలెం మండలంలోని మామునూరు గ్రామం వినిద్రమ్మ చెరువును పరిశీలించుటకు కార్లు పోవుటకు రోడ్డు బాగోలేనందున ట్రాక్టర్ లో నిలబడి ప్రయాణించి వెళ్లి చెరువును పరిశీలించిన డిప్యూటీ సీఎం బట్టి ,జిల్లా కలెక్టర్ దురిశెట్టి..
- ఎర్రుపాలెం మండలంలో పలు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాల్లో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క.

ఖమ్మం ,సూర్య బ్యూరో : గ్రామీణ మౌలిక వసతులు అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోనీ ఎరుపాలెం మండలంలో పలు గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్లు, అంగన్వాడి భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. మధిర నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ రాబోయే 50 సంవత్సరాలకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసుకునే దిశగా నియోజకవర్గంలో ప్రణాళికా ప్రకారం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మధిరను తీర్చిదిద్దడమే తన లక్ష్యం అన్నారు. 2లో..

ఊరగుట్ట నేచర్ పార్క్‌ను

# పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేయాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్)-** స్థానిక ఊరగుట్ట నేచర్ పార్క్ ను పర్యాటక హబ్ గా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఇల్లందు మండలం సుభాష్ నగర్ లోని ఊర గుట్ట నేచర్ పార్క్ ను మంగళవారం సందర్శించి, అక్కడ పర్యాటకులను ఆకర్షించడానికి, నేచర్ పార్క్ అభివృద్ధికి అవకాశాలు, భవిష్యత్తులో చేపట్టవలసిన కార్యక్రమాలను సంభంధిత శాఖల అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఊరగుట్ట నేచర్ పార్క్ జిల్లాలో సహజసిద్ధమైన అద్భుత సౌందర్యాన్ని కలిగిన ప్రదేశమని, దీనిని సక్రమంగా అభివృద్ధి పరచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దితే, రాష్ట్ర స్థాయిలో పర్యాటకులను ఆకర్షించే అవకాశముందని పేర్కొన్నారు. 2లో

# పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన





- పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన మంత్రి పొంగులేటి
- రానున్న మూడేళ్లలో అర్హులైన లబ్ధిదారులు అందరికీ ఇందిరమ్మ ఇల్లు

**ఖమ్మం ,సూర్య బ్యూరో :** పాలేరు నియోజకవర్గంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంగళవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో రూ. 20లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. 2లో



# కమ్యూనిజానికి అంతం లేదు

- కమ్యూనిస్టులకు మరణం లేదు - కూనంనేని
- దేశం ప్రమాదపుటంచును ఉంది - బాగం
- సురవరం స్ఫూర్తితో ముందుకు సాగాలి
- ఘనంగా సురవరం సుధాకరరెడ్డి సంస్మరణ సభ
- నివాళ్లర్పించిన పలువురు




4లో

# ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి





శాశ్వత అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామానికి ఆధునిక మౌలిక వస్తువులను పూర్తిస్థాయిలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్టుగానే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. నియోజకవర్గ ప్రజల అవసరాలు, కోరికలను దృష్టిలో పెట్టుకొని వివిధ ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ఒక కొత్త దిశలో పరుగులు పెడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో 45 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, పెద్ద గోపవరం గ్రామంలో 12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు, పెద్ద గోపవరం గ్రామం ఎస్సీ కాలనీలో 85 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, బుచ్చిరెడ్డి పాలెం గ్రామం ఎస్సీ కాలనీలో 40 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, బనిగండ్లపాడు గ్రామం ఎస్సీ కాలనీలో కోటి 75 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, అయ్యవారిగూడెం ఎస్సీ కాలనీలో 55 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, భీమవరం గ్రామంలో 12 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.

### గ్రామ గ్రామాన ఘన స్వాగతం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంగళవారం ఎర్రుపాలెం మండలంలో విస్తృతంగా పర్యటించారు, వందలకోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో భారీగా జనం తరలివచ్చారు. డబ్బు చప్పుళ్ళ, మంగళ హారతులతో డిప్యూటీ సీఎంకు స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో డిప్యూటీ సీఎం పై ప్రేమతో పూల వర్షం కురిపించారు.

### మధిర నియోజకవర్గం అభివృద్ధి పనుల పై డిప్యూటీ సీఎం సమీక్ష

మంగళవారం మధ్యాహ్నం బనిగండ్లపాడు లో భోజన విరామం అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి రెవిన్యూ, ఫారెస్ట్, పంచాయతీరాజ్, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, పర్యాటకశాఖ అధికారులతో విడివిడిగా సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, వాటి పూర్తికి అధికారులు చేపట్టాల్సిన చర్యలు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సి ఉన్న అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించారు.

# సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ



**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** సిపిఐ సీనియర్ నాయకులు, జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ అశ్వరావుపేట కేంద్రంలోని సిద్ధి వెంకటేశ్వర నగర్ లో సిపిఐ అశ్వరావుపేట మండల సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు.సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి చిన్ననాటి నుండే వామపక్ష భావజాలంతో ఉన్నారని, ఆ వయసు నుండే విద్యార్థి సంఘాలలో పనిచేస్తూ జాతీయస్థాయి కమ్యూనిస్టు ఎదిగారని కొనియాడారు. ఎన్నో విద్యార్థి యువజన ప్రజా ఉద్యమాలలో తనదైన ముఖ్య భూమిక పోషించి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకై పాటుపడ్డారని అన్నారు.నల్గొండ జిల్లాలో అదేవిధంగా రాష్ట్రం, దేశం మొత్తంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ పరంగా బలపడడానికి ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. విద్యార్థి రంగంలో, కమ్యూనిస్టు పార్టీలో అంచలంచలుగా ప్రజలతో మమేకమై పనిచేస్తూ కమ్యూనిస్టు పార్టీలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా వెలకట్టలేని సేవలు అందించారని అన్నారు.ఒక పర్యాయం ఎమ్మెల్యేగా,రెండు పర్యాయాలు పార్లమెంటు సభ్యునిగా ఎన్నికై పేద ప్రజల గొంతును ప్రజా దర్బారులో వినిపించిన ఘనత ఆయనకు ఉందని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సురవరం సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిస్టు పార్టీకి జాతీయస్థాయిలో తీరని లోటు అని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే ఆయనకు మనం నిజంగా అర్పించే నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మృత్యుకుహరమైన మిషన్ భగీరథ సంపు

మొదటి పేజీ తరువాయి



చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా కాక మహేష్, తులసి రామ్ లు మృతి చెందారు. అప్పలరాజు, ఇస్సాకులకు ప్రథమ చికిత్స అందించి పరిస్థితి విషమంగా ఉండడంతో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి 108 ద్వారా తరలించారు. మార్గమధ్యంలో ఇస్సాకు మృతిచెందాడు. మృతులలో కాక రాంబాబుకి భార్య ముగ్గురు పిల్లలు, తులసి రామ్ కి భార్య ముగ్గురు పిల్లలు, ఇస్సాకుకి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారందరూ శోకసంద్రంలో మునిగిపోయారు. సంపులో ఏర్పడిన విషవాయువు వల్లనే ఈ దుర్ఘటన జరిగి ఉండొచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చర్ల సీఐ రాజు వర్మ, ఎస్ఐలు నర్సిరెడ్డి, కేశవ్ లు హుటాహుటిన తమ సిబ్బందితో ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని ఆసుపత్రిలో పరిస్థితిని సమీక్షించి, సంఘటనా స్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని చూసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాక రాంబాబు, నీలం తులసిరామ్ ల మృతదేహాలకు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాయి వర్ధన్ శవ పరీక్ష నిర్వహించారు. ఇస్సాకు మృతదేహం భద్రాచలం ఏరియా హాస్పిటల్ మార్చురీలో భద్రపరిచా రు.

### అధికారుల నిర్లక్ష్యం కూలీలకు శాపం

మిషన్ భగీరథ పనుల్లో అధికారుల ఆలసత్వం స్పష్టంగా కనిపిస్తోంది. గత కొద్ది సంవత్సరాల క్రితం మామిడిగూడెం గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ వేస్తున్న క్రమంలో అధికారుల పర్యవేక్షణ లోపం, క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం వల్ల కొండయ్య అనే ఒక కార్మికుడు మృతి చెందడంతో ఆ కుటుంబం పెద్ద దిక్కున కోల్పోయింది. ఇప్పుడు కూడా అదే అధికారుల పర్యవేక్షణ లోపం మూడు కుటుంబాలకు శాపమైంది. ముందు జాగ్రత్త చర్యలు చేపట్టకుండా ముగ్గురు మృతి చెందిన తర్వాత ఏం చేయాలా అని మల్ల గుల్లాలు పడుతున్నారు.

### మృతుల కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలి

గుంజుపల్లి సంపులో పడి మృతి చెందిన ముగ్గురు కూలీలకు ప్రభుత్వం తరఫున ఎక్స్గ్రేషియా చెల్లించాలని, కూలి పనులే జీవనాధారంగా బతుకీడుస్తున్న ఆ కుటుంబాలు పెద్దదిక్కును కోల్పోయాయి కాబట్టి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, పిల్లల చదువులకు సహాయం చేయాలని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏదేమైనా రెక్కాడితే డొక్కాడని కుటుంబాల్లో మిషన్ భగీరథ సంపు చీకటిని నింపింది...... సహాయం చేయడానికి వచ్చిన వ్యక్తిని కూడా చావు దగ్గరకు చేర్చింది. ఈ కుటుంబాలను మిషన్ భగీరథ అధికారులు, సంబంధిత గుత్తేదారు ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన





మొదటి పేజీ తరువాయి

నర్సింహులగూడెం గ్రామంలో కిష్టాపురం నుండి నర్సింహులగూడెం వరకు రూ. 1.33 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పీఆర్ రోడ్డు మరమ్మతులకు శంకుస్థాపన చేశారు. కిష్టాపురం గ్రామంలో కిష్టాపురం నుండి పోచారం వరకు రూ. 1.61 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పీఆర్ రోడ్డు మరమ్మతులకు, కిష్టాపురం నుంచి ముత్యాలగూడెం వరకు రూ. 2.40 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పీఆర్ రోడ్డు మరమ్మతులకు శంకుస్థాపన చేశారు. జుజ్జులరావుపేట గ్రామంలో రూ. 88లక్షలతో జుజ్జులరావుపేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి మల్లాయిగూడెం పిఆర్ రోడ్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కూసుమంచి జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కూసుమంచి తహసిల్దార్ కార్యాలయంలో శాండ్ బజార్‌ను ప్రారంభించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకే ఇసుక అందించాలని సదుద్దేశంతో ఒక టన్ను గోదావరి ఇసుకను రూ. 1100కే అందించనున్నట్లు పొంగులేటి తెలిపారు. ఇతర అవసరాలకు టన్ను ఇసుక రూ. 1300కి విక్రయించడం జరుగుతుందని పేర్కొన్నారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేలకొండపల్లి మండలంలో 42, ఖమ్మం రూరల్ మండలంలో 82 మొత్తం 124మంది లబ్ధిదారులకు కాటమయ్య రక్ష కిట్లు పంపిణీ, కూసుమంచి మండలానికి చెందిన 18మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ, పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 20మంది క్రైస్తవ మహిళా లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకపోయిన ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు గత ప్రభుత్వం ఎనిమిది లక్షల పందొమ్మిది వేల కోట్ల అప్పు చేసిందనిఅన్నారు. పేదవారికి కష్టం కలగకుండా ఈ ప్రభుత్వం ఆదుకుంటుంది రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చామన్నారు పేదలకు ఇళ్ళ కడితే కమీషన్ రాదనే గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇళ్ళు కట్టియ్యలేదు.. కాళేశ్వరం ప్రాజెక్టు కడితే లక్షల కోట్లు దండుకోవచ్చని ఆనాటి ప్రబుద్ధులు ఆలోచన చేశారు. గత ప్రభుత్వానికి భిన్నంగాఇందిరమ్మ ప్రభుత్వం లో పేదల కోసం మంచి కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాంమన్నారు.

# ఊరగుట్ట నేచర్ పార్క్‌ను పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేయాలి

మొదటి పేజీ తరువాయి



పార్క్ అభివృద్ధి ద్వారా పర్యాటక రంగంలో పురోగతితో పాటు స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయాన్నారు. ఊరగుట్ట నేచర్ పార్క్ లో ట్రెక్కింగ్ మార్గాలు, జిప్ లైన్, స్కై ఏరియా, అడ్వెంచర్ స్పోర్ట్స్ వంటి వినోదాత్మక వసతులు ఏర్పాటు చేయడానికి తగిన ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యువత, కుటుంబాలు, విద్యార్థులు, పర్యాటకులు పెద్ద సంఖ్యలో ఆకర్షితులయ్యేలా వినోదం, భద్రత, విశ్రాంతి అంశాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర చర్యలు తీసుకోవాలని సూచించారు.పార్క్ లో పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు, చెత్త నిర్వహణ వంటి ప్రాథమిక వసతులు తప్పనిసరిగా కల్పించబడాలని తెలిపారు. పార్క్ లో ఏర్పాటయ్యే స్టాల్స్, ఫుడ్ కార్నర్స్, హ్యాండీక్రాఫ్ట్ ఉత్పత్తుల విక్రయ కేంద్రాలు వంటి వాటిని స్వయం సహాయక సంఘాలకు అప్పగించడం ద్వారా వారికి ఆర్థికాభివృద్ధి కలుగుతుందని, స్థానిక మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఊరగుట్ట నేచర్ పార్క్ ను జిల్లాలో పర్యాటక హబ్ గా తీర్చిదిద్దడం లక్ష్యమని, దీనిద్వారా జిల్లా పర్యాటక రంగం అభివృద్ధికి కొత్త దారులు తెరవబడతాయని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ రవి, ఎఫ్ డి ఓ కరుణాకర చారి, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాస్, జిల్లా క్రీడా శాఖ అధికారి పరందామ రెడ్డి, ఎంపిడిఓ ధన్సిగ్, సంభంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో కాళోజీ నారాయణరావు జయంతి



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** - స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాల ప్రాంగణంలో కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని మంగళవారం తెలంగాణ భాష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం త్రివేణి పాఠశాలల డైరెక్టర్స్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ మన భాష, యాసలే తెలంగాణ అస్తిత్వానికి, సంస్కృతికి ప్రతీకలని ఎలుగెత్తి చాటిన ప్రజాకవి సేవలను స్మరించుకొని యువత తన వారసత్వన్ని అనుసరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి. సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా పాల్గొన్నారు.

# నాకు ప్రాణ హాని ఉంది... ఈ. బయ్యారం సెక్రటరీ ఆవేదన



**పినపాక,సూర్య (మేజర్ న్యూస్ )** - తన విధి నిర్వహణ సక్రమంగా నిర్వహించినందుకు తననే చంపేస్తానని బెదిరిస్తున్నారని ఈ బయ్యారం సెక్రటరీ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పినపాక మండలం బయ్యారం పంచాయతీ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడారు. ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో ఓ ఇంటి విషయంలో హైకోర్టు తీర్పును అమలు పరిచినందుకు తనను చంపేస్తా అని బెదిరిస్తున్నారన్నారు. తనకు ప్రాణ హాని ఉందన్నారు. తన తల్లి, పిల్లలు భయంతో బ్రతుకుతున్నామన్నారు. ఈ విషయాన్ని ఉన్నత అధికారులకు తెలిపామని సెక్రటరీ ఆవేదన వ్యక్తం చేశారు. రోజు భయంతో ఉద్యోగం చేయలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఎలా స్పందిస్తారో తెలియాల్సి ఉంది.

# ఇల్లందు మున్సిపాలిటీలో ఘనంగా కాలోజీ జయంతి

**కాళోజీ జీవితం భాష అస్తిత్వ పోరాటంతో మిళితమై ఉంది**

**కమిషనర్ శ్రీకాంత్**



**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)** - ఇల్లందు మున్సిపాలిటీ కార్యాలయంలో కాలోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ చింత శ్రీకాంత్ కాళోజి చిత్రపటానికి పూలమాల ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ మనం మాతృభాషా దినోత్సవం జరుపుకోవడం మనందరికీ గర్వకారణమాని అన్నారు. భాష అంటే కేవలం సంభాషణ సాధనం కాదని, అది ఒక జాతి యొక్క ఆత్మ గౌరవం అన్నారు. ఆనాడు నిజాం పాలనలో దౌర్జన్యాలను ఎదుర్కొంటూ ప్రజల వేదనలకు అక్షర రూపం ఇచ్చిన మహోన్నత వ్యక్తి కాళోజి నారాయణరావుని గుర్తు చేశారు. అంతేకాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ ప్రాంతం నిరంతరం అన్యాయాలను ఎదుర్కొంటున్నప్పుడు అన్యాయాలపై దిక్కర స్వరం ఎలుగెత్తిన మొదటి స్వరం ఆయనదేనని అన్నారు. ఆయన కవిత్వం ప్రజల గుండెల ధ్వనినీ ప్రతిబింబించిన గీతం అని, ఉద్యమాలకు ఇంధనంగా మారిన అగ్ని జ్వాల అని కాలోజీ మాటల్లో ఉద్యమ స్ఫూర్తి గమనించినట్లయితే తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంకుషావలి, డి ఈ మురళి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# రోళ్ళపాడు ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**టేకులపల్లి,సూర్య (మేజర్ న్యూస్)** - మండలపరిధిలో రోళ్ళపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల భవనం, ఆవరణ, తరగతి గదులు, పరిశుభ్రతా స్థితిని పరిశీలించారు. విద్యార్థులతో సూటిగా మాట్లాడి వారికి అందుతున్న విద్యా సౌకర్యాలు, పాఠశాలలో అందిస్తున్న మిడ్–డే మీల్ నాణ్యత, వసతుల గురించి తెలుసుకున్నారు. విద్యార్థుల పఠన, రచన నైపుణ్యాలను అంచనా వేసే క్రమంలో ఒకటవ తరగతి, రెండవ తరగతి విద్యార్థులను బోర్డుపై వారి పేర్లు రాయమని సూచించి పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి ఆరోగ్యం, చదువు, అభివృద్ధి అత్యంత ప్రాధాన్యం కలిగిన అంశాలని పేర్కొన్నారు. విద్యార్థులకు తగిన వసతులు, పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన ఆహారం అందించడంలో ఎలాంటి లోపం చోటు చేసుకోరాదని స్పష్టంచేశారు. ప్రతిరోజూ నిర్ణీత మెనూ అమలు అవుతున్నదో లేదో తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల హాజరు, బోధనా విధానాలను పరిశీలించిన కలెక్టర్ , అధికారులు తరచుగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని,నిర్లక్ష్యం లేదా లోపం తలెత్తితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఉపాధ్యాయులు చిట్టిబాబు, పంచాయతీ సెక్రటరీ రాజు, గ్రామస్తులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో ఆందోళన

- గిరిజనుల ప్రాణాలంటే అంత అలుసా?
- సి హెచ్ సి ఎదుట ధర్నా చేసిన గిరిజనులు
- మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి
- స్పందించని మిషన్ భగీరథ అధికారులు





**చర్ల, సూర్య (మేజర్ న్యూస్) :** మిషన్ భగీరథ సంపులో పడి మృతి చెందిన మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ఇచ్చి వారికి న్యాయం చేయాలని కోరుతూ గిరిజన నాయకుడు ఇర్ప వసంత్ ఆధ్వర్యంలో చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రం ఎదుట మృతుల కుటుంబీకులు, ఉంజుపల్లి, లింగాపురంపాడు గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఘటన జరిగిన గంట తర్వాత మిషన్ భగీరథ అధికారులు,సంపు నిర్మాణ పనులు చేస్తున్న గుత్తేదారు మృతుల కుటుంబాలకు ఆర్థికంగా సహాయ పడతామని హామీ ఇచ్చారు. పోస్ట్ మార్టం జరిగిన తర్వాత వారు మాట మార్చడంతో ఆగ్రహించిన మృతుల కుటుంబీకులు ధర్నాకు దిగారు. వారిని స్థానిక సిఐ సముదాయించే ప్రయత్నం చేయగా గుత్తేదారు వచ్చి తమకు హామీ ఇచ్చేంతవరకూ తాము ఆందోళన విరమించబోమని గుత్తేదారు వచ్చి మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి పది లక్షల చొప్పున లిఖిత పూర్వక హామీ ఇచ్చేంతవరకూ తాము వెనక్కి తగ్గమని ఖరాఖండిగా తెలిపారు. మిషన్ భగీరథ అధికారులు మాత్రం ఒక్కొక్క కుటుంబానికి ఒక్కో ఉద్యోగం ఇస్తామని చెప్పి చేతులు దులుపుకుందాని చూసారు. అయితే మృతుల బంధువులు ససేమిరా అని ఆందోళన కొనసాగించారు.. దీంతో గిరిజనుల ప్రాణాలంటే అంత అలుసా అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. సమాచారం అందే సమయానికి గుత్తేదారు రాకపోవడంతో ఆందోళన కొనసాగించారు. ఇదే అవకాశాన్ని రాజకీయంగా ప్రతికరం తీర్చుకునేందుకు కొందరు చేసిన ప్రయత్నాలు మృతుల కుటుంబీకులు చెవికెక్కించుకోకుండా తమకు న్యాయం జరిగితే చాలని రాజకీయాల్లోకి తమను లాగవద్దని సున్నితంగా చెప్పారు

# తెలంగాణా ఉద్యమ స్ఫూర్తిదాయకుడు కాళోజి

**మున్సిపల్ కార్యాలయంలో కాళోజి జయంతి వేడుకలు**







**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)** - అశ్వారావుపేట మున్సిపాలిటీ కార్యాలయంలో మరియు తహసీల్దార్ కార్యాలయంలో పద్మవిభూషణ్ గ్రహీత ప్రముఖ కవి కాళోజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్,స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంతో పాటు,తెలంగాణ ఉద్యమంలో ఆయన కవితలతో, రచనలతో స్ఫూర్తిదాయకంగా నిలిచిన మహనీయుడు కాళోజి అని,అదేవిధంగా ఆయన రచించిన నా గొడవ రచనలో పుట్టుక నీది చావు నీది బతుకంతా దేశానిది అనే రచన యావత్ తెలంగాణకు స్ఫూర్తిగా నిలిచిందని,ఇటువంటి మహనీయుల త్యాగాలను జ్ఞప్తికి తెచ్చుకోవటం ఆనందదాయకం అని మున్సిపల్ కమిషనర్ కొనియాడారు.

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)** - జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా మంగళవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు.



- కమ్యూనిస్టులకు మరణం లేదు కూనంనేని
- దేశం ప్రమాదపుటంచును ఉంది - బాగం
- సురవరం స్ఫూర్తితో ముందుకు సాగాలి
- ఘనంగా సురవరం సుధాకరరెడ్డి సంస్మరణ సభ
- నివాళ్లర్పించిన పలువురు





# కమ్యూనిజానికి అంతం లేదు







**కొత్తగూడెం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్) -** కమ్యూనిజానికి అంతం లేదని , కమ్యూనిస్టులకు మరణం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ మంగళవారం కొత్తగూడెం క్లబ్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాష అధ్యక్షతన జరిగిన ఈ సభలో సంతాపతీర్మాణాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ సురవరం జీవితం తెరిచిన పుస్తకమన్నారు. విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్ జెండాను చేతబూని విద్యారంగ సమస్యలపై గళం ఎత్తిన సుధాకర్ రెడ్డి యువజన నాయకునిగా, వ్యవసాయ కార్మిక సంఘం నేతగా, సిపిఐ జాతీయ కార్యదర్శిగా ఎదిగారని వ్యాఖ్యానించారు. తొలినాళ్ల నుండి ప్రశ్నించే తత్వం ఉన్న ఆయన చట్టసభల్లో ప్రజావ్యతిరేక విధానాలపై గళమెత్తి పాలకులను నిలదీసేవారన్నారు. పార్లమెంట్ సభ్యునిగా రెండు పర్యాయాలు ప్రజలచే ఎన్నుకోబడ్డ ఆయన నల్గొండ జిల్లా ఫ్లోరైజ్ సమస్య పరిష్కారానికి పెద్ద ఎత్తున ఉద్యమించారని తెలిపారు. ఆయన భౌతికకాయాన్ని సందర్శించేందుకు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతోపాటు పలు ప్రాంతాలకు చెందిన అన్ని పార్టీల నాయకులు సైతం తరలివచ్చారని, రాగద్వేషాలకు తావులేకుండా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పెద్ద ఎత్తున ప్రచారాన్ని, ప్రసారాలు చేశాయని చెప్పారు. కమ్యూనిస్టులు బ్రతికున్నప్పుడే కాదని, చనిపోయిన తర్వాత కూడా ఉధ్యమస్ఫూర్తిని రగిలిస్తారని చెప్పారు. ఈ మధ్యకాలంలో చనిపోయిన కమ్యూనిస్టు నేతలైన సీతారాం ఏచూరి, మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుల మరణంలో సైతం ఇదే చోటు చేసుకుందన్నారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజల మధ్యలో ఉండే వారు కేవలం కమ్యూనిస్టులే అని, బూర్జువా పార్టీల మాదిరిగా తెప్పదాటేసే టైపు కమ్యూనిస్టు పార్టీది కాదన్నారు. ప్రజాక్షేత్రంలో భారతకమ్యూనిస్టు పార్టీ వందేళ్లపాటు మనగలుగుతోందని, మరో వందేళ్లయినా ఇవే సిద్ధాంతాలతో ప్రజాశ్రేయస్సు, సంక్షేమం, కార్మిక కర్షక, వ్యవసాయ కూలీలు హక్కులు, మహిళా హక్కుల కోసం పోరాడుతూనే ఉంటుందన్నారు. పదునైన ఉధ్యమాలను ముందుకు తీసుకెళ్లడమే సుధాకర్ రెడ్డికి ఇచ్చే నిజమైన నివాళి అని, ఆయన స్ఫూర్తితో మరింత ముందుకు సాగాలన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంత రావు మాట్లాడుతూ దేశం ప్రమాదపు అంచులో ఉందని, దేశాన్ని పాలిస్తున్న మతతత్వ బిజేపి ప్రజలపై అప్రకటిత యుద్ధాన్ని సాగిస్తోందన్నారు. ప్రజాసమస్యలపై గళమెత్తుతున్న వారిని నిర్భందాల పాలు చేస్తూ భయాందోళనకు గురి చేస్తున్నారని, ఇలాంచి వారిని ఎదురించ గల్ల సత్తా ఒక్క కమ్యూనిస్టులకు మాత్రమే ఉందని, అందుకే నేడు ప్రపంచం మొత్తం కమ్యూనిస్టులను కోరుకుంటుందన్నారు. కమ్యూనిస్టుల పని అయిపోయిందని, వారి పస తగ్గిందని కొందరు అంటున్నారని, ఇది సత్యదూరం అన్నారు. కమ్యూనిస్టులు బ్రతికున్న రోజుల్లో ఉద్యమాల ద్వారా ప్రశ్నిస్తారని, అమరత్వం పొందిన తర్వాత స్ఫూర్తిని నింపి నిలదీసే వందలాది గొంతుకలవుతారని అన్నారు. 18 సం.లకే ఓటు హక్కు కావాలంటూ 2లక్షల మంది విద్యార్థులను ఏకం చేసి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ముందు చూపున్న నేత సురవరం అని, యువజన నాయకునిగా, వ్యవసాయ కార్మిక సంఘం నేతగా చేసిన పోరాటం అజరామరం అన్నారు. కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉండటం ప్రజలకు ఎంతో మేలని, సురవరం ఎంపిగా పనిచేసిన రోజుల్లో అనేక చట్టాలను తీసుకొచ్చేందుకు ప్రధానభూమిక పోషించారని, మహ్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం, అటవీ హక్కుల చట్టం తేవడం లో సురవరం చేసిన కృషి మరువలేనిదన్నారు. సురవరం మరణం అనంతరం ఆయన సతీమణి సుధాకర్ రెడ్డి పేరిట ఉన్న నాలుగున్న ఎకరాల భూమిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్ష్యంలో ప్రజలకు రాసిచ్చేశారని, ఆ స్థలంలో కాలేజీ భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుని రూ.3 కోట్ల నిధులను కూడా విడుదల చేస్తూ జీఓను తెచ్చిందన్నారు. కమ్యూనిస్టులు బ్రతికున్నా, చనిపోయినా ప్రజల మేలు కోసమే ఆలోచిస్తారని, ప్రశ్నిస్తూనే ఉంటారన్నారని చెప్పారు. సురవరం లాంటి మేధావులు లేనిలోటు తీరనిదని అన్నారు. కమ్యూనిస్టులు చట్ట సభల్లో ఉన్నంటే పేద, మధ్య తరగతి వర్గాలకు మేలని, కమ్యూనిస్టులు ఏకమైన నాడు రాజ్యస్థాపన సాధ్యమని చెప్పారు. అనంతరం సిపిఐ ఎంఎల్ మాజీ ఎంఎల్ఏ గుమ్మడి నర్సయ్య, సిపిఎం జిల్లా నాయకులు అన్నవరపు సత్యనారాయణ, మాస్ లైన్ నాయకులు అవునూరి మధు మట్లాడుతూ కమ్యూనిస్టులు చనిపోయినప్పటికీ ధృవతారాల్లో వినీలాకాశంలో వెలుగుతూనే ఉంటారని, వారి పోరాటాలు, స్ఫూర్తి నిరంతరం వారిని గుర్తు చేస్తునే ఉంటాయని అన్నారు. ప్రజాక్షేత్రంలో కమ్యూనిజం ఎప్పుడూ వాడిపోదని, కమ్యూనిస్టు నాయకులు నిరంతర జీవించే ఉంటారన్నారు. అనంతరం పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలో ఓనమాలు నేర్చుకున్న తాను నేడు ఎంఎల్ఏ స్థాయికి చేరానని, దానికి కమ్యూనిస్టు పార్టీ ద్వారా పడ్డ మూలాలే అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఎంపిగా ఉన్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దఎత్తున పాటుపడ్డారని, ఆయన స్ఫూర్తిగా తీసుకుని నేటి తరం ముందుకు సాగాలన్నారు. వైరా ఎంఎల్ఏ రాందాస్ నాయక్ మాట్లాడుతూ కమ్యూనిస్టులు ప్రజల కోసం బ్రతికే వారని, వారిని చూస్తూ రాజకీయాలు నేర్చుకున్నామని, వారికి సమస్యల పరిష్కారం తప్ప పదవులతో పనిలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య, సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి,నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, చంద్రా నరేంద్ర, వై ఉదయ్ భాస్కర్ తో పాటు గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహనుమంతరావు, మల్లెల రామనాథం, టిడిపి నాయకులు కనగాల రాములు, టిపిసిసి సభ్యులు నాగసీతారాములు, అల్ల మురళీ, కంచర్ల చంద్రశేఖర్, ముద్దా బిక్షంతో పాటు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రమను దోచుకుంటున్నారు



**టీమ్ డ్రైవర్లు తెగేసి చెప్తున్న వైనం..**

**భద్రాచలం ఆర్టీసీ కార్మికుల ఆందోళన బాట**

**విధుల బహిష్కరణ**

**డ్యూటీలోనే సిక్ అవుతున్న కార్మికులు**

**ప్రాణాలు పోయేలా ఉన్నాయంటూ ఆవేదన**

**భద్రాచలం ఆర్‌సి,సూర్య(మేజర్‌న్యూస్) -** అంతర్రాష్ట్ర కూడలి భద్రాచలం ఆర్టీసీ డిపోలో టిమ్ డ్రైవర్లు శ్రమను దోచుకుంటున్నారంటూ ఆందోళన బాట పట్టారు. డిపో మేనేజర్ ఒంటెద్దు పోకడలతో మా ప్రాణాలు గాల్లో కలిసిపోతాయి అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంప్లాయిస్ యూనియన్, ఎస్ డబ్ల్యు ఎఫ్, ఐఎన్‌టియుసి, ఎన్ఎంయు యూనియన్ల సంయుక్త ఆధ్వర్యంలో

సోమవారం రాత్రి నుండి ఆందోళన బాట పట్టిన సుమారు 60 మంది కార్మికుల పోరాటం మంగళవారం కూడా కొనసాగుతోంది. సమస్యలు పరిష్కరించేంతవరకు విధులను బహిష్కరిస్తామంటూ టిమ్ డ్రైవర్లు తగేసి చెబుతున్నారు. దీంతో యాజమాన్యం చేసేది లేక సోమవారం రాత్రి నుంచి పలుమార్లు చర్చలు జరిపినప్పటికీ విఫలమయ్యాయి. ఈ క్రమంలో కార్మికులు డిపో ఆవరణలోనే అల్పాహారాన్ని భుజించారు. మధ్యాహ్న భోజనం, రాత్రి భోజన నిద్ర ఇక్కడ అంటూ డ్రైవర్లు అంటున్నారు.

## శ్రమ దోపిడి

భద్రాచలం డిపో మేనేజర్ గా తిరుపతి విధుల్లో చేరిన నాటి నుండి నూతన పోకడలకు శ్రీకారం చుడుతూ కార్మికుల శ్రమను అడ్డంగా దోచుకుంటున్నారని టీమ్ డ్రైవర్లు ఆరోపిస్తున్నారు. రీజియన్ లోని ఏడు డిపోల పరిధిలో ఎక్కడ లేనిది భద్రాచలం డిపోలో పనిచేసే టీమ్ డ్రైవర్ల పై అధిక పని భారం మోపుతూ ప్రాణాలతోచెలగాటమాడుతున్నాడని కార్మికులు మండిపడుతున్నారు. ఒక్కొక్క టీం డ్రైవర్ వారానికి 1890 కిలోమీటర్లు పనిచేయాల్సి వస్తుందని, భద్రాచలం నుండి హైదరాబాద్ సర్వీస్ నడిపే క్రమంలో టీం డ్రైవర్లు నరకయాతన పడుతున్నారని, వాటర్ బాటిల్స్ సప్లై చేసే దగ్గర నుండి రిజర్వేషన్ చెక్ చేసుకోవడం, కార్గో పార్సిల్ సప్లై, పాసింజర్లకు టికెట్లు సరఫరా చేయటం వంటి పనులు ఉంటున్నాయి. ఇలాంటి క్రమంలో కేవలం 7 గంటల్లోనే హైదరాబాద్ చేరుకోవాలంటూ నిబంధనలు పెడుతున్నారని, మిగులు ఆయిల్ ఉండాలంటూ వేధిస్తున్నారని, తద్వారా డ్రైవర్లు పని ఒత్తిడికి గురవుతున్నారని అంటున్నారు. గత కొన్ని రోజులు క్రితం సుమారు 8 మంది డ్రైవర్లు విధి నిర్వహణలోనే సిక్ అయ్యారని, ఇద్దరు ముగ్గురు డ్రైవర్లు మార్గమధ్యలోనే ఆసుపత్రి పాలయ్యారని ఆరోపిస్తున్నారు. ప్రజలను సురక్షితంగా గమ్యానికి చేర్చాల్సిన తాము అధిక ఒత్తిడితో విధులు నిర్వహిస్తూ ఒక్కొక్కసారి ప్రయాణికులను గమ్యస్థానానికి సురక్షితంగా చేర్చలేము అనే ఆందోళన తీవ్రతరమవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అర్హత లేని వారితో తోలకాలు

తాము విధులు బహిష్కరించడంతో డిపో మేనేజర్ అర్హత లేని ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో హైదరాబాద్ సర్వీసులు నడిపిస్తున్నారని, నిబంధనల ప్రకారం ఔట్సోర్సింగ్ డ్రైవర్లు పల్లెవెలుగు, ఎక్స్ప్రెస్ సర్వీసులు తప్ప డీలక్స్ సూపర్ డీలక్స్ ఆపై సర్వీసులు తోలరాదని, ఈ క్రమంలో వారిని హైదరాబాద్ సర్వీసులకు పంపిస్తే ప్రయాణికుల ప్రాణాలకు రక్షణ ఉండదని, డిపో మేనేజర్ ఆర్థిక లాభాలకు కక్కుర్తి పడుతూ తనకు మంచి పేరు రావాలనే దురుద్దేశంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని కార్మికులు మండిపడుతున్నారు. అంతేకాకుండా సర్వీసులు నడపాలనే ఉద్దేశంతో అప్పుడే ఇన్కమింగ్ అయిన డ్రైవర్లను కూడా మళ్లీ లాంగ్ సర్వీసులకు పంపుతున్నారని, ఇలాంటివారు సురక్షితమైన డ్రైవింగ్ చేసే అవకాశం చాలా తక్కువ అని కార్మికులు చెబుతున్నారు.

## ఇకనైనా దయ చూపండి

పని భారంతో డ్రైవర్లు మానసిక ఒత్తిడికి లోనై అనారోగ్యాల పాలవుతున్నారని, ఆర్టీసీ యాజమాన్యం ఇప్పటికైనా టీం డ్రైవర్ల పై దయ చూపాలని ఆందోళన బాట పట్టిన కార్మికులు అంటున్నారు. లాంగ్ సర్వీసులకు కండక్టర్ ని ఇవ్వాలని, కిలోమీటర్లు తగ్గించాలని, మిగతా డిపోల మాదిరిగానే భద్రాచలం డిపోలో విధులు మాస్టర్లు సరిచేయాలని, కార్మికుల ఆరోగ్యాల పట్ల యాజమాన్యం శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి: పోలీస్ కమిషనర్



ఖమ్మం (సూర్య బ్యూరో): లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కక్షిదారులకు సూచించారు. రాజీమార్గమే రాజమార్గమని, లోక్ అదాలత్లో ఇరు వర్గాల కక్షిదారులు పరస్పర అంగీకారంతో సత్వర పరిష్కారం పొందవచ్చన్నారు. ఈ నెల 13న జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రాజీపడదగిన క్రిమినల్, సివిల్ తగాదా, ఆస్తి విభజన,ఆర్థిక లావాదేవీలు, కుటుంబపరమైన సమస్యలు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసుల్లో కక్షిదారులు రాజీపడే అవకాశం వుందని అన్నారు. చిన్నచిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బును వృథా చేసుకోవద్దని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు, పోలీసు సిబ్బంది రాజీపడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి రాజీపడేలా అవగాహన కల్పించాలని సూచించారు.

# పాముకాటుకు మహిళ మృతి



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- పాము కాటుకు గురై మహిళ మృతి చెందిన సంఘటన ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో మంగళవారం జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎర్రుపాలెం మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన శీలం.సంధ్య, (40) సోమవారం రాత్రి సమయంలో ఇంటి ఆవరణంలో వాకింగ్ చేస్తుండగా పాము కాటుకు గురైనట్లు తెలిపారు.ఓ ప్రైవేట్ హస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించిందని తెలిపారు.మృతురాలికి భర్త,కుమార్తె,కుమారుడు, ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎర్రుపాలెం ఎస్సై రమేష్ తెలిపారు.

# కాళోజీ స్ఫూర్తిని నేటి తరాలకు అందించాలి

### - ఘనంగా కాళోజీ 111వ జయంతి



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): ప్రజా కవి కాళోజీ నారాయణరావు స్ఫూర్తిని నేటి తరాలకు అందించాలని బోనకల్ పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి అన్నారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో కాళోజి 111వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోలా రాజేశ్వరి మాట్లాడుతూ కాలాన్ని ఆయుధంగా మార్చుకొని తన కవిత్వం రచనల ద్వారా ప్రజలకు చైతన్య కల్పించిన మహానాడు కాళోజీ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరిగా జీవించిన మహనీయుడు కాళోజీ అని, ఆయన జయంతిని తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకోవడం గొప్ప విశేషమన్నారు. సమ సమాజ నిర్మాణానికి బాటలు వేశారన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు, మండల కాంగ్రెస్ నాయకుడు బండి వెంకటేశ్వర్లు, మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రావుట్ల వెంకటాచారి, అంగన్వాడి టీచర్ రమాదేవి, పంచాయతీ సిబ్బంది అంతోటి రమేష్, షేక్ దస్తగిరి, అంతోటి నాగేశ్వరరావు, మంద నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండు కళ్ళు

### - మధిర నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన.. డిప్యూటీ సీఎం





మధిర, సూర్య మేజర్ న్యూస్ : ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపనలు చేశారు. మంగళవారం నియోజ కవర్గం పర్యటనలో భాగంగా పలు సిసి రోడ్లు, అంగన్వాడి భవనాలకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి శంకుస్థాపనలు చేశారు.ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో రూ.1.75 లక్షలతో సిసి రోడ్డు ఎర్రుపాలెం ఎస్సీ కాలనీలో రూ.45 లక్షలతో సిసి రోడ్డు పెద్ద గోపవరం గ్రామంలో రూ.85 లక్షలతో సిసి రోడ్లు, రూ.12 లక్షలతో అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో రూ. 40 లక్షల నిధులతో సిసి రోడ్లకు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల మౌలిక వసతుల అభివృద్ధి, పిల్లల భవిష్యత్తు కోసం విద్యా వాతావరణం బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లా ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జి నరసింహారావు,విద్యుత్ యస్ఈ శ్రీనివాసచారి, డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్,పిఆర్ ఈ వెంకటరెడ్డి,తాసిల్దార్ మన్నె ఉషా శారద, ఎంపీడీవో బి సురేందర్, వివిధ శాఖల అధికారులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,కొండబాల కోటేశ్వరరావు,మాజీ ఎమ్మెల్సీ పోట్లనాగేశ్వర రావు,నాయుడు సత్యనారాయణ, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,మండల పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమాటి. నవీన్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, అనుమోలు వెంకట కృష్ణారావు,యరమల పూర్ణచంద్రారెడ్డి, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యన్నం పిచ్చిరెడ్డి,జి. బాబురావు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు కంచర్ల వెంకట నరసయ్య, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ ,సొసైటీ చైర్మన్లు మూల్పూరి. శ్రీనివాసరావు, శీలం అక్కిరెడ్డి, వెన్నపూస కృష్ణారెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు తల్లపురెడ్డి నాగిరెడ్డి,మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పంబి. సాంబశివరావు,శీలం వెంకటరామిరెడ్డి, యరమల.శ్రీనివాస్ రెడ్డి, నన్నపనేని రామారావు,రాజీవ్ గాంధీ,పెద్దమళ్ళ.మోహన్ రావు, పాండు రంగారావు, ఎస్ కే జాన్ బాషా,వేమిరెడ్డి.వెంకట్ రెడ్డి,యన్నం. వెంకటేశ్వర రెడ్డి,వెంకటరత్నం, లక్ష్మణ్, రాంబాబు, వేమిరెడ్డి రామిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,క్లస్టర్ ఇంచార్జ్ లు,వివిధ అనుబంధ సంఘ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు





# సీతారామ సర్వే వేగం పెంచండి - సబ్ కలెక్టర్ అజయ్



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ భూమి సర్వే పనులు వేగం పెంచాలని కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆదేశించారు. మంగళవారం తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించి సర్వే వివరాలను సర్వేయర్ ను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన సర్వే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన పనుల కంటే 20 శాతం పనులు అధికంగా పూర్తి చేశామని తాహసిల్దార్ సూర్యనారాయణ మూర్తి వివరించారు. ప్యాకేజ్ వన్ లో బయ్యనగూడెం, గౌరారం, చౌడవరం, మండాలపాడు, అడవి మల్లెల, బవన్నపాలెం, పెనుబల్లి, లింగగూడెం, కారాయి గూడెం,కొంద్రుపాడు తుమ్మలపల్లి, ప్యాకేజ్ 2 లో గౌడారం, పెనుబల్లి, టేకులపల్లి, తాళ్లపంట లింగగూడెం, గ్రామాలలో రెవెన్యూ పరిధిలోని భూములు నిర్దేశించిన లక్ష్యాలు కంటే అధికంగా సర్వేను నిర్వహించినట్లు నిరంతర వర్షాలకు కొంతమేర ఆటంకం కలుగుతుందని దానిని అధికమించి సర్వే పనులు పూర్తి చేస్తామని తహసిల్దార్ సూర్యనారాయణమూర్తి, సర్వేయర్ ఈశ్వరి లు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కి వివరించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సిబ్బంది, పెనుబల్లి తహసిల్దార్ కార్యాలయ అధికార సిబ్బంది పాల్గొన్నారు.

# లారీ ఢీకొని భార్యా భర్తల దుర్మరణం



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామ సమీపంలో లారీ ఢీకొని బైక్ పై వెళుతున్న భార్యాభర్తలు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీస్లు తెలిపిన వివరాలు ప్రకారం మేరకు మృతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఎన్టీఆర్ జిల్లా, కంచికచర్ల మండలం, గని ఆత్కూర్ గ్రామానికి చెందిన దామినేని శ్రీనివాసరావు (54), దామినేని రజిని కుమారి(50) లు తక్కెళ్ళపాడు నుండి బైక్ మీద ములుగుమాడు వైపు వెళ్లే క్రమంలో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతో భార్యాభర్తలు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మృతులకు కుమారుడు,కుమార్తె ఉన్నారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు.

# సీపీఎం సానుభూతిపరురాలు మృతి...

### .నివాళులర్పించిన పలువురు నాయకులు...



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :ఖమ్మం రూరల్ మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన మల్లిడి రుక్కమ్మ (72) మంగళవారం మృతి చెందారు.రుక్కమ్మ మృతదేహాన్ని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు సాయిబాబు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్యాణం వెంకటేశ్వరరావు, సిఐటియు రాష్ట్ర సీనియర్ నాయకులు రాజారావు మంగళవారం రుక్కమ్మ మృతదేహంపై ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మృతురాలికి ఓ కుమారుడు,కుమార్తె ఉన్నారు.కుమారుడు రమేష్ బాబు సువెన్ ఫార్మా కంపెనీలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు.సీపీఎం అనుబంధ సంఘమైన జన విజ్ఞాన వేదికలో క్రియాశీలకంగా పని చేస్తున్నారు.రుక్కమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు దండ్యాల వెంకటేశ్వరరావు,ఆంధ్ర బ్యాంక్ సొసైటీ వైస్ చైర్మన్ తమ్మినేని విజయలక్ష్మి,తమ్మినేని ఉమా,తమ్మినేని కోటేశ్వరరావు,కమలమ్మ,యల్లంపల్లి వెంకట్రావు,నాగయ్య,దొడ్డ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫలితం ఆశించకుండా సేవ చేస్తే గుర్తింపు లభిస్తుంది

### –సేవలకు గుర్తింపు మల్టిపుల్ అవార్డు, –శ్యాంబాబుకు అభినందనలు వెల్లువ

**సూర్య మేజర్ (వైరా టౌన్):–**

లయ నిజం ద్వారా శ్యాంబాబు చేస్తున్న సేవలకు గుర్తింపుగా మల్టిపుల్ స్థాయిలో అవార్డు రావడం చాలా అభినందనీయమని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్స్ కంటి హాస్పటల్ చైర్మన్ డాక్టర్ కాప మురళీకృష్ణ అన్నారు. హైదరాబాదులో జరిగిన ఒక కార్యక్రమంలో మల్టిపుల్ స్థాయిలో గ్లోబల్ సర్వీస్ టీం కోఆర్డినేటర్ గా ఉంద్రు శ్యాంబాబు తను చేసిన సేవలకు గుర్తింపుగా మల్టిపుల్ అవార్డును మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ రాజిరెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అవార్డును అందజేశారు. ఇప్పటికే వివిధ రకాలుగా శ్యాంబాబు లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో ఎన్నో ఉచిత కంటి ఆపరేషన్ నిర్వహించినారని, ఎంతోమంది విద్యార్థులను నిరుపేదలను ఆదుకున్నారని నిస్వార్థంగా పనిచేస్తే గుర్తింపు తప్పక లభిస్తుందని ఉదాహరణ శ్యాంబాబు అని అన్నారు ఈ విధంగా గత 13 సంవత్సరాలుగా అవార్డులు అందుకోవటం మర్చిపోలేని సంఘటనని భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించాలని ఆయన అన్నారు ఈ సందర్భంగా శ్యాం బాబు మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా వైరా లయన్స్ క్లబ్ సభ్యులు అందరు సహకారంతో మీ అందరి స్ఫూర్తితోనే సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటు సేవలందిస్తున్నానని నన్ను ప్రోత్సహించిన డాక్టర్ మురళీకృష్ణ ని క్లబ్ సభ్యుల్ని ఎల్లవేళలా మా కుటుంబ సభ్యులు గుర్తుంచుకుంటామని ఈ సందర్భంగా పేర్కొన్నారు నాకు అవార్డు రావడం పట్ల నా కృషి కంటే క్లబ్బు సభ్యుల దీవెనలు వలనే నేను లయనిజంలో కొనసాగుతున్నానని నాకు వచ్చిన అవార్డులన్నీ క్లబ్ కే వచ్చినట్లుగా భావిస్తున్నానని ఈ సందర్భంగా తెలిపారు శ్యాం బాబుకు



అవార్డు రావడం పట్ల క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు చింతోజు సీత క్లబ్ కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ క్లబ్ మార్కెటింగ్ కోఆర్డినేటర్ నూకల శ్రీనివాసరావు క్లబ్ మహిళ కోఆర్డినేటర్ మాదినేని సునీత క్లబ్బు చార్టర్ సభ్యులు చింత నిప్పు వెంకటయ్య ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు వనమా విశ్వేశ్వరరావు పెరుమాళ్ళ కృష్ణమూర్తి మిట్టపల్లి వెంకటరమణ మిట్టపల్లి నాగి, ఘాట్ సభ్యులు కన్యదారి హనుమాయమ్మ కొల్ల రాంబాబు షేక్ లాల అహ్మద్ క్లబ్బు సీనియర్ సభ్యులు సూతకాని జైపాల్ ముళ్ళపాటి సీతారాములు మోహన్ రెడ్డి పోలా శ్రీనివాసరావు నూకల ప్రసాదరావు మిట్టపల్లి సత్యంబాబు, మిట్టపల్లి రాఘవరావు వనమా చిన్ని రాయపూడి వెంకటేష్ నాళ్ళ నాగేశ్వరరావు డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ పెంటల భాస్కరరావు ,డాక్టర్ కోటయ్య, గజ్జల కృష్ణమూర్తి శ్రీనివాసరావు, తాడికొండ రాము, కట్ల సురేష్ గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాల పుల్లారావు సెక్రెటరీ గంగవరపు కిషన్ రాయి కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ క్లబ్ ఎల్సిఐఎఫ్ కోఆర్డినేటర్ తోటకూర శ్రీకాంత్ డాక్టర్ శ్రీధర్ గౌడ్ మచ్చ రామారావు శివప్రసాద్ యనమద్ది శ్రీనివాసరావు సూర్యదేవర శ్రీధర్ తదితరులు అభినందనలు తెలిపారు

# అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి..

### రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి సిపిఎం వినతి..

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



మండలంలోని మల్లేపల్లి గ్రామంలో సుమారు 40 మంది డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు చేసుకోగా అందులో 16 మందికే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించారని, కేటాయించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో పూర్తి కావాల్సిన పనులనుపూర్తి చేయాలని, డబల్ బెడ్ రూమ్ లో నివాసం ఉంటున్న లబ్ధిదారులకు వెంటనే పట్టాలు ఇచ్చి సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెడ్డి కి. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ మాట్లాడుతూ.... మల్లెపల్లి గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలు చాలామంది ఉన్నారని, గ్రామంలో ఇందిరమ్మ సెకండ్ లిస్టులో అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని అలాగే గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ,ఈ కార్యక్రమంలోమండల కమిటీ సభ్యులు చీర్ల రాధాకృష్ణ, మల్లేపల్లి మాజీ సర్పంచ్ తాళ్లూరి రవి, మాజీ ఉప సర్పంచ్ మాదాల చిన్న వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు ప్రతాప్ ,పార్టీ శాఖ సభ్యులు కాస్తాల వీరబాబు, డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు, గ్రామ సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

# పెండింగ్ డిఏ లను వెంటనే విడుదల చేయాలి

### –పెనుబల్లి విశ్రాంతి ఉద్యోగుల సంఘం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





కేంద్రం అవలంబిస్తున్న పెన్షన్ వ్యతిరేక విధానానికి వ్యతిరేకంగా పోరాడాలని విశ్రాంతి ఉద్యోగుల సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి కళ్యాణం కృష్ణయ్య పిలుపునిచ్చారు. మంగళవారం విఎం బంజర్ సప్తపది ఫంక్షన్ హాల్ లో విశ్రాంతి ఉద్యోగుల సంఘం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 5 డి ఏ లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఆరోగ్య భద్రత కార్డు ఇవ్వాలని మెడికల్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పి ఆర్ సి వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. విశ్రాంతి ఉద్యోగుల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. పెనుబల్లి మండల విశ్రాంతి ఉద్యోగుల సంఘం నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా టి. వి. రామారావు, తాండ్ర రాజేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ఎస్ కేశవరెడ్డి నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు. శరత్ మాక్స్ విజన్ ఖమ్మం కంటి వైద్య శిబిరం ఆధ్వర్యంలో విశ్రాంతి ఉద్యోగులకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య, సహాయ కార్యదర్శి వి. చెంచు రెడ్డి, కాటమరాజు, ముస్తఫా ,చాంద్సాహెబ్, దేవ సహాయం, బజ్జూరు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# ముష్టికుంట్ల ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించిన డిఎం అండ్ హెచ్ ఓ

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**





జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బానోతు కళావతి భాయి మంగళవారం ముష్టికుంట్లలోని ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శిం చారు. ఉప కేంద్రంలోని ప్రాంగణం, గదులలో అక్కడక్కడ వర్షపు నీరు నిల్వ ఉండడాన్ని చూసి సిబ్బందిని ఆరా తీశారు. అనంతరం చుట్టు పక్కల ప్రాంతాలను పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉపకేంద్రంలోకి వర్షపు నీరు రావడంతో ఫర్నిచర్ నీటిలో మునిగిపోయాయని దీంతో ఉపకేంద్రంలోకి సిబ్బంది, రోగులు లోపలికి వెళ్లేందుకు కష్టతరంగా మారిందని మండల వైద్యాధికారి డా.వేముల స్రవంతి ఆమెకు వివరించారు. గ్రామంలో పంచాయతీ సిబ్బంది చేపడుతున్న పారిశుద్ధ్య పనుల వివరాలను తెలుసుకొని పంచాయతీ కార్యదర్శి సైదులుకు పలు సూచనలు చేశారు. ఆరోగ్య ఉపకేంద్రం మరమ్మతులకు, వసతుల కల్పనకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఓపి, గర్భిణీ స్త్రీల వివరాల నమోదుపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలోని సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి జ్వర పీడితులను గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయాలన్నారు. గ్రామాల్లో దీర్ఘకాలిక పేషెంట్లకు పరీక్షలు నిర్వహించే మందులు పంపిణీ చేయాలన్నారు. ఆరోగ్య ఉప కేంద్రాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు సిబ్బంది కూడా తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఎం దుర్గ, ఎంఓ డా. వేముల స్రవంతి, పల్లె దవాఖాన వైద్యురాలు డా. ప్రియాంక, సూపర్వైజర్ మంద దానయ్య, పంచాయతీ కార్యదర్శి సైదులు ఏఎన్ఎంలు ఫాతిమా, శివానీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పర్యటనను విజయవంతం చేయండి..!

### కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాయబారపు కవిరాజు

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఈ నెల 10న ఖమ్మం జిల్లా పర్యటన కై రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగరి ప్రీతం గారు సంజీవరెడ్డి భవన్ కు విచ్చేస్తున్నారు. కావున ఈ పర్యటనను ఎస్సీ సోదరులు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు

# బస్టాండ్ ఎంట్రన్స్ లో ఉన్న సమస్యకు పరిష్కారం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



విఎం బంజర్ బస్టాండ్ కు వెళ్లే ప్రయాణికులకు కొంత ఉపశమనం కలిగింది. కొద్ది పాటి వర్షానికే బస్టాండ్ ముఖ ద్వారం ఆవరణం లోతట్టు ప్రదేశం అవడంతో నీరు నిలిచి పోయి వరలకొద్ది ఉంటున్నాయి. ప్రయాణికులు బస్టాండ్ లోపలికి రావాలంటే నీళ్లు, బురదలో నడవవలసిన పరిస్థితి ఉంది. ఈ సమస్యను గమనించిన ఆర్టీసీ అధికారులు నివారణ చర్యలు చేపట్టారు. ఆర్. ఎం ఆదేశాలతో డిఎం ఆధ్వర్యంలో ముఖద్వారం వద్ద టిప్పర్ ల ద్వారా నీరు నిలవకుండా మట్టిని నింపారు. విఎం బంజర్ బస్టాండ్ కి నూతనంగా నియమితులైన కంట్రోలర్ రవీంద్ర మట్టి మేరు పనులు చేపట్టారు. మట్టిని నింపి బాటను శుభ్రం చేయడం పట్ల ప్రయాణికులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

# సైబర్ భద్రత పై విద్యార్థులకు అవగాహన సదస్సు

ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :





గుట్టల బజార్ మాంట్ ఫోర్ట్ హైస్కూల్ లో సైబర్ భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ , (సైబర్ సెక్యూరిటీ ) పోలీస్ అధికారి శ్రీ.ఎం.విజయకుమార్ హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతతో పాటు సైబర్ నేరాలూ పెరుగుతున్నాయని అన్నారు . నేటి డిజిటల్ యుగంలో విద్యార్థులకు ఆన్లైన్ భద్రతపై అవగాహన కల్పించడం , సోషల్ మీడియా , ఆన్లైన్ గేమింగ్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని , పాస్‌వర్డ్ భద్రత మరియు తెలియని వ్యక్తులు పంపే నకిలీ ఈ – మెయిల్స్ , మెసేజ్‌లు లేదా లింక్‌లను నమ్మవద్దని , వ్యక్తిగత సమాచారం , ఫోన్ నంబర్లు తెలియని వ్యక్తులకు ఇవ్వవద్దని అలాగే సైబర్ బెదిరింపులు మరియు తదితర అంశాల పై అవగాహనా కల్పించారు . పాఠశాల బ్రదర్ జాన్ పాల్ మాట్లాడుతూ ఈ సెషన్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడిందని , భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరెన్నో నిర్వహిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

# 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానం.. చిరస్మరణీయ ప్రజా సేవే వారి ధ్యేయం..

ఖమ్మం టౌన్ సూర్య న్యూస్



అభివృద్ధిలో తిరుగులేని తత్వం – ఉమ్మడి ఖమ్మం జిల్లా అడుగడుగునా అభివృద్ధి చారిత్రక పునాదులు వారి సొంతం.. వారే ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాతగా .. ప్రజల సంక్షేమ విధాతగా ..జిల్లా అభివృద్ధిలో చిరకాల స్వప్నాల్ని నెరవేర్చుతున్న మహాత్ములు తుమ్మల నాగేశ్వరరావు 16వ డివిజన్ లో ప్రజాసేవే పరమావాదిగా – ప్రజా క్షేమమే తన చిరకాల ఆకాంక్షగా – దంసలాపురం వరకూ మున్నేరు కరకట్ట నిర్మాణ హామీతో.. ఏటేటా మున్నేటి పాలయ్యే జనం, కరకట్ట రూపంలో తుమ్మల గారు మాకిచ్చిన వరమంటూ వెల్లువెత్తుతున్న ఆనందాలు. నాడు భద్రాచలం కరకట్ట నిర్మాణంతో దేశ చరిత్రలోనే గుర్తుండిపోయే నిర్మాణాల్ని ప్రజలకోసం ప్రారంభించిన మహాత్ములు తుమ్మల నాగేశ్వరరావు..జిల్లా ప్రజానీకానికి శాశ్వతంగా మేలు చేకూర్చే కట్టడాలకు పెట్టింది పేరుగా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించే రాజకీయ ప్రస్థానంగా తుమ్మల గారి ప్రజాసేవల వెల్లువ దంసలాపురం ఫై ఓవర్(ఆర్వోబీ).. ముస్తఫానగర్ కూడలి నుండి దంసలాపురం వరకు రోడ్డు విస్తరణ.. కొత్తకాలనీ నిర్మాణ పునాదులు....వంటి 16వ డివిజన్ చరిత్రలో నిలిచిపోయే నిర్మాణాలు తుమ్మల గారితోనే సాధ్యమవుతూ – నేడు కొత్త కాలనీ,అగ్రహారం, పాత కాలనీ, దంసలాపురాలకు రక్షణగా కరకట్ట పొడిగింపు నిర్ణయం తుమ్మల గారితోనే నెరవేరుతున్న వేళ ప్రజల నిరీక్షణలు సాక్షాత్కరమవుతూ.. తుమ్మల గారెక్కడుంటే అభివృద్ధి తానక్కడుంటుందనే చారిత్రక సత్యం నిజమవుతున్న అద్భుత క్షణాలకు సాక్షులవ్వడం ప్రజలు కళ్లారా చూస్తున్న మహా రుషి రాజకీయ ప్రయాణంగా సాగుతున్న తరుణం.. నాలుగు దశాబ్దాల అభివృద్ధి.. ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుదిశలా తుమ్మల బ్రాండ్ డెవలప్మెంట్ దంసలాపురం వరకు కరకట్ట నిర్మాణ ప్రకటనతో తమ తరతరాలకు రక్షించే నాయకుడికి జన నీరాజనంతో కృతజ్ఞతలు తెలియజేస్తున్న 16వ డివిజన్ ప్రజానీకంమేదారపు వెంకటేశ్వర్లు.

# 'ప్రణాళికాబద్ధంగా మున్సిపాలిటీ అభివృద్ధికి చర్యలు'..

## -మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :



ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న ప్రాంతం, కొత్తగా ఏర్పడ్డ మునిసిపాలిటీ ఏదులాపురం అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఏదులాపురం మునిసిపాలిటీ తెల్దారుపల్లి, మద్దులపల్లి లలో మంత్రి పర్యటించారు. మంత్రి పర్యటన లో తెల్దారుపల్లి ముత్యాలమ్మ గుడి నుంచి ధోభీఘాట్ వరకు ఎన్ఎస్పీ కెనాల్ మీదుగా రూ.1.54 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్ పనులకు శంకుస్థాపన, మద్దులపల్లి ఆర్ అండ్ బి రోడ్ నుండి లుంబినివనం వరకు రూ. 69 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవం చేశారు.

**వెలగని సెంట్రల్ లైటింగ్.. చిమ్మ చీకటిలో ప్రధాన రహదారిపై ప్రయాణాలు**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెల్దారుపల్లి ప్రాంతానికి ప్రజా ప్రభుత్వం వచ్చిన 20 నెలల్లోనే రూ. 12.35 కోట్లు మంజూరు చేసినట్లు, వీటితో కొన్ని పనులు పూర్తి కాగా, కొన్ని శంకుస్థాపన, కొన్ని టెండర్ దశలో ఉన్నట్లు తెలిపారు. అదే విధంగా మద్దులపల్లి ప్రాంతానికి బీటీ రోడ్లు, అంతర్గత సిసి రోడ్లు నిర్మించుకున్నామన్నారు. రాబోయే కొద్ది రోజుల్లో ప్రతి ప్రాంతంలో రోడ్ల నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకపోయిన ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. 200యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు భరోసా కల్పించామని అన్నారు.

**అధికారుల వైఫల్యం.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. ముగ్గురు ప్రాణాలు బలి**

దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిన రేషన్ కార్డు సమస్యలను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కరించి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. కొత్త రేషన్ కార్డులతో పాటు, రేషన్ కార్డుల్లో సభ్యుల చేర్పులు చేశామన్నారు. పేదలకు అండగా ఉండే మన ప్రభుత్వం మొదటి విడతగా రాష్ట్రంలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని అన్నారు. నియోజకకగానికి 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు, త్వరలో రెండో విడత ఇస్తామని అన్నారు. ఎవ్వరూ ఆందోళన చెందవద్దని, విడతల వారిగా రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని మంత్రి అన్నారు.

**ట్రాక్టర్ పై వెళ్లి ఇందిరమ్మ చెరువును పరిశీలించిన డిప్యూటీ సీఎం**

మంత్రి పర్యటన లో తెల్దారుపల్లి లో అర్హులైన 24 మందికి ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ చేశారు. మద్దులపల్లి లో 22 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ హరినాథ బాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఆర్ అండ్ బి ఇఇ పవార్, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు మద్దిమల్లారెడ్డి కళ్లెం వెంకట్ రెడ్డి, తమ్మినేని నవీన్, సుధాకర్ రావు, తేజావత్ పంతులు, తోట వీరభద్రం, కిషోర్ నాయక్, హరి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తమ పిల్లల కోసం అమ్మానాన్న, గురువుల త్యాగాలు

**– బోరున ఏడ్చేసిన చిన్నారులు,– భావోద్వేగానికి గురైన ఎమ్మెల్యే రాగమయి ,– గురుకుల పాఠశాలలో మోటివేషన్ క్లాస్ లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు.**









పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..... తమ పిల్లల కోసం అమ్మా నాన్నలు చూపించే ప్రేమతో పాటు పిల్లల కోసం తల్లితండ్రులు ఎన్నో రకాల త్యాగాలను చేస్తారని మోటివేషన్ క్లాసులో పిల్లలకు వివరించడంతో చిన్నారులు బోరున విలపించారు. అది చూసి ఎమ్మెల్యే రాగమయి భావోద్వేగానికి గురయ్యారు. చదువుతో భవిష్యత్తు ప్రణాళికలు, ఉత్తమ ఫలితాలు, జీవితంలో అన్ని సమస్యలకు పరిష్కారం చదువుతోనే సాధ్యపడుతుందని సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్ లు పెనుబల్లి మండలంలోని కుప్పెనకుంట్ల లంకపల్లి గురుకులలో విద్యార్థునితో ఆమె మోటివేషన్ స్పీచ్ ఇచ్చారు. లంకపల్లి బాలికల గురుకుల పాఠశాలలో ఇన్స్పైర్, ఇగ్నైట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. చదువు, అమ్మ, నాన్న, గురువుల పిల్లలపై పెట్టుకున్న ఆశలు, వారిపై చూపే ప్రేమ, వారి జీవిత ఉన్నతకి అమ్మానాన్న గురువులు చేసే త్యాగాలు పిల్లల జీవితం నడవడికను విద్య వారి స్థితి గతులను మారుస్తుందని ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. మోటివేషన్ క్లాసులో ఎమ్మెల్యే రాగమయి అమ్మానాన్నల గొప్పతనాన్ని వివరించడంతో చెల్లించిన విద్యార్థినులు భావోద్వేగానికి గురై బోరున విలపించారు. కుటుంబ కష్టాలు తల్లితండ్రుల గొప్పతనం చదువు ప్రాముఖ్యత గొప్పతనాన్ని మాకు అర్థమయిందని అమ్మానాన్న గురువుల పట్ల గౌరవంతో మెసులుకుంటామని కన్నీటి నయనాలతో చిన్నారులు విలపిస్తూ ఎమ్మెల్యే రాగమయికి, దయానంద లకు మాట ఇచ్చారు. చిన్నారులను ఎమ్మెల్యే ఓదార్చి బాలికలతో కలిసి ఎమ్మెల్యే దంపతులు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో లంకపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ స్వరూపా రాణి, పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంది వెంకటేశ్వరరావు, షేక్ కరిముల్లా, వసుమర్తి విశ్వనాథ్, వెంకటరెడ్డి, మోటివేషన్ క్లాస్ టీం సుధాకర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతులకల్పనే ఆదికర్మ యోగి ముఖ్య లక్ష్యం

### -ప్రత్యేక అధికారి ఉదయ్ భాస్కర్ ..




**అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)-**
గిరిజన గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కల్పనతో పాటు సమస్యలు తెలుసుకొని మౌలిక వసతులు ఏర్పాటు, గిరిజన సంస్కృతిని సంరక్షించడమే ఆది కర్మయోగి ముఖ్య లక్ష్యమని ఐటీడీఏ ప్రత్యేక అధికారి ఉదయ్ భాస్కర్ అన్నారు. మండల పరిధిలోని తొట్టిపంపు గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ ప్రత్యేక అధికారి (ఎంపీడీవో) కావూరి మహాలక్ష్మి ఆధ్వర్యంలో ఆది కర్మ యోగ అభియాన్ పై శిక్షణ తరగతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటిడిఎ ప్రత్యేక అధికారి ఉదయభాస్కర్ పాల్గొని మాట్లాడుతూ ఆది కర్మయోగి అభియాన్ కి తొట్టి పంపు గ్రామపంచాయతీ ఎంపికైందని, పంచాయతీలో ఉన్న సమస్యలను గ్రామస్తులతో మమేకమై తెలుసుకునేందుకు ఆదికర్మ యోగీయులు (ప్రభుత్వ ఉద్యోగులు) ఇంటింటి సర్వే నిర్వహిస్తారని. ఆది కర్మ యోగి అభియాన్ ముఖ్య ఉద్దేశం ప్రజలకు వివరిస్తూ సమస్యలను నమోదు చేసుకోవాలని తెలిపారు. శిక్షణా తరగతులు రెండు రోజులు ఏర్పాటు చేశామన్నారు. విద్య, వైద్యం, మహిళా సాధికారిక సంక్షేమ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు,



ఆరోగ్య పరిరక్షణ చర్యలు , విషయాలపై సర్వే నిర్వహించి గ్రామ అభివృద్ధిలో తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీరాజ్ అధికారి షేక్ సబ్నా, పంచాయతీ కార్యదర్శి పి వెంకటేష్, ఆది కర్మయోగులు (ప్రభుత్వ ఉద్యోగులు) ప్రధానోపాధ్యాయులు ఆంగోత్ వెంకటేశ్వరరావు, ఎస్టీ హాస్టల్ వార్డెన్ వీరన్న, ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ, హెల్త్ సూపర్వైజర్ ప్రకాష్ రావు, చంద్రుగొండ సిసి, చింతయ్య, పీసా కార్యవర్గ సభ్యులు ఎర్రయ్య , అంగన్వాడి ఎర్రయ్య భారతి కుమారి, ఏఎన్ఎం భవాని , ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, యాకూబ్ ఉపాధ్యా యుడు నాగేశ్వరావు, అటవీ శాఖ అధికారి, ఉన్నారు.

# గుడిపూడి,బి. సీతారామ్‌లకు సన్మానము..!



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
ఇటీవల జరిగిన పదోన్నతులలో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం గా పదోన్నతి పొంది నెమలిపురి తండాలో పనిచేస్తున్న గుడి పూడి శ్రీనివాసరావు మరియు టీచర్స్ డే సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎంపికైనటువంటి పొన్నెకల్లు లో పనిచేస్తున్న బి సీతారాం లను గోవిందరాల కాంప్లెక్స్ సమావేశంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు జి సత్యం మాట్లాడుతూ పదోన్నతి పొంది గుడిపూడి శ్రీనివాసరావు తిరిగి మన మండలానికి రావడం సంతోషకరమైన దని, ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని అటువంటి ఉపాధ్యాయ వృత్తిలో పదోన్నతి పొందటం చాలా సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు .అదేవిధంగా బీ సీతారాం కు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికవడం మన మండలానికి ఎంతో గర్వకారణమని కొనియాడారు ఈ సమావేశంలో కాంప్లెక్స్ సెక్రటరీ లింగా నాయక్ ఉపాధ్యాయులు బి వెంకన్న, టి వెంకన్న, పి రాములు ,జి నాగయ్య, జె దేవా సింగ్ ,శంకర్, బి శ్రీను, డి కోటేశ్వరరావు, బి శ్రీను, టి పవన్ ,ఏ రాము, డివి సత్యం, నాగేశ్వరరావు, డి మాలిక, డి లీల వినోద, కుసుమ, సునీత, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# జేబీపీ అసెంబ్లీ అధ్యక్షులుగా నాగుల రవికుమార్ నియామకం

### -స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-**
జై భీమ్ రావు భారత్ పార్టీ (జేబీపీ) కొత్తగూడెం అసెంబ్లీ అధ్యక్షులుగా కొత్తగూడెం పట్టణం గంగాబిషన్ బస్తీ కి చెందిన నాగుల రవికుమార్ ను మంగళవారం జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ నియమించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ ఎవరైతే దెబ్బలు తింటారో వాళ్లే కేకలు వెయ్యాలని చెప్పిన మహాత్మ జ్యోతిబా పూలే వ్యాఖ్యలను బహుజనులు ఆదర్శంగా తీసుకొని, సమానత్వం కోసం,తమ హక్కుల కోసం ధైర్యంగా పోరాడాలని పేర్కొన్నారు. అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్ మాట్లాడుతూ త్వరలో అసెంబ్లీ వ్యాప్తంగా పర్యటించి పట్టణ,మండల కమిటీల నిర్మాణం చేస్తానని,పోలింగ్ బూత్ స్థాయి వరకు కమిటీ లు ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం కృషి చేస్తానని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజలను చైతన్యపరిచి వారిని మమేకం చేసి ప్రజా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. బహుజనులు నూతన రాజకీయ శక్తిగా ఎదగాలన్నారు. అంబేద్కర్ ఆలోచనా విధానమే బహుజనులకు రక్షణ అని తనపై నమ్మకంతో అసెంబ్లీ అధ్యక్షుడుగా నియమించిన జాతీయ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ కు,స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్, తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు లకు ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ భాషా పరిరక్షణకు కాళోజీ సేవలు చిరస్మరణీయం

### - ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ





**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్) -**
తెలంగాణ భాషా పరిరక్షణకు జీవితాంతం పో రాడి, ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీ యుడు ప్రజాకవి కాళోజీ నారాయ ణరావు అని ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ అన్నారు. కాళోజీ 111వ జయంతిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎఆర్ డీఎస్పీ మాట్లాడుతూ తెలుగు సాహిత్య రంగానికి ప్రజాకవి కాళోజీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన రచనలు ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపాయని తెలిపారు. తెలంగాణ భాషా పరిరక్షణకు కృషి చేసిన కాళోజీ అనేకమంది కవులకు స్ఫూర్తినిచ్చారన్నారు. పద్మవిభూషణ్ వంటి దేశ అత్యున్నత పురస్కారంతో గౌరవింపబడిన కాళోజీ స్ఫూర్తి మనందరికీ మార్గదర్శకమని కొనియాడారు. ప్రతీ ఒక్కరూ ఆయన ఆలోచనలను ముందుకు నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు సీహెచ్.శ్రీనివాస్, ఇ. శ్రీనివాస్, ఆర్ఐలు లాల్ బాబు, సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా పై అటవీశాఖ అధికారుల కొరడ...

### -రెండు ట్రాక్టర్ల పట్టివేత



**అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)-**
అక్రమ ఇసుక రవాణాపై అటవీ శాఖ అధికారులు కొర డా జులిపించారు. వివ రాలు ఇలా ఉన్నాయి.మండల పరిధిలోని పెంట్లం పంచా యతీ మద్దుకూరు బీట్ అటవీ ప్రాంతంలో సోమవారం అర్ధరాత్రి అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు అటవీశాఖ అధికారులు దాడి చేయగా రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని చంద్రుగొండ రేంజర్ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా రేంజర్ ఎల్లయ్య మాట్లాడుతూ మద్దుకూరు బీట్ అటవీ ప్రాంతంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను సెక్షన్ ఆఫీసర్ అమరేందర్ సింగ్, బీట్ ఆఫీసర్ దేవి సింగ్ పట్టుకొని రేంజర్ ఆఫీస్ కు పంపించారని, మంగళవారం రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేశామని తెలిపారు. అటవీశాఖ పరిధిలో అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# శ్రీ చైతన్య స్కూల్, మామిళ్లగూడెం బ్రాంచ్ లో తెలంగాణ భాషా దినోత్సవం



**ఖమ్మం,సూర్య మేజర్ న్యూస్**
శ్రీ చైతన్య స్కూల్, మామిళ్లగూడెం బ్రాంచ్ లో తెలంగాణ భాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ప్రజా కవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని ఈ వేడుకలు విద్యార్థుల ఉత్సాహభరితమైన కార్యక్రమాలతో సాగాయి. విద్యార్థులు కవితల పఠనం, వక్తృత్వం, వ్యాసరచన, నాటికలుతో పాటు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు తో అందరినీ అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, “కాళోజీ గారి సాహిత్యం, ఆయన ప్రజాసేవా తపన విద్యార్థులకు స్ఫూర్తిదాయకం. తెలుగు భాష పట్ల గౌరవం కలిగి ఉండటం మనందరి బాధ్యత” అని పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాలలో ఉత్సాహం, సాంస్కృతిక వైభవం, భాషా గౌరవం ప్రతిధ్వనించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ,అకాడమిక్ డీన్ ఉమా ,ప్రైమరీ ఇన్చార్జి రేణుక ,తెలుగు అధ్యాపక బృందం అరుణ ,మయూరి, ఉపాధ్యాయులు ,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ మౌలిక వసతులతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి

## - డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

గ్రామీణ మౌలిక వసతులతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మండలంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మంగళవారం ఎస్సీ సబ్ ప్లాన్ రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు.భట్టి విక్రమార్క చొరవతో సుమారు 4 కోట్ల రూపాయలతో ఎస్సీ సబ్ ప్లాన్ రోడ్లకు శంకుస్థాపన ఘనంగా నిర్వహించారు. ముందుగాఎర్రుపాలెంఎస్సీ కాలనీలో 45 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఎస్సీ సబ్ ప్లాన్ రోడ్లుకు శంకుస్థాపన చేశారు.పెద్ద గోపవరం గ్రామంలో 85 లక్షల రూపాయలతో నిర్మించే ఎస్సీ సబ్ ప్లాన్ రోడ్ల శంకుస్థాపన, అదే గ్రామంలో 12 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంగన్వాడి కేంద్రం నూతన భవనంనకు శంకుస్థాపన, బుచ్చిరెడ్డిపాలెంలో 40 లక్షలతో నిర్మించే ఎస్సీ సబ్ ప్లాన్ రోడ్లకు శంకుస్థాపన, బనిగండ్లపాడు గ్రామంలో కోటి 75 లక్షల వ్యయంతో నిర్మించే ఎస్సీ సబ్ ప్లాన్ రోడ్లకు శంకుస్థాపన, అయ్యవారిగూడెం గ్రామంలో 55 లక్షల వ్యయంతో నిర్మించే ఎస్సీ సబ్ ప్లాన్ రోడ్లకు శంకుస్థాపన,భీమవరం విద్యానగర్ గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ నూతన భవనమునకు శంకుస్థాపన నిర్వహించారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్కమాట్లాడుతూ అభివృద్ధి పదంలో మధిర నియోజకవర్గ ముందుండేలా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రతి గ్రామానికి అభివృద్ధి వసతులు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు





మెరుగుపడతాయని, గ్రామాల అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. అనంతరం ట్రాక్టర్ మీద వెళ్లి ఇనిద్రమ్మ చెరువును అధికారులతో కలిసి పరిశీలి ంచారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జి నరసింహారావు,విద్యుత్ యస్ఈ శ్రీనివాసచారి, డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్,పిఆర్ ఈ వెంకటరెడ్డి,తాసిల్దార్ మన్నె ఉషా శారద, ఎంపీడీవో బి సురేందర్, వివిధ శాఖల అధికారులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,కొండబాల కోటేశ్వరరావు,మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు,నాయుడు సత్య నారాయణ, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,మండల పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమాటి. నవీన్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, అనుమోలు వెంకట కృష్ణారావు,యరమల పూర్ణచంద్రారెడ్డి, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యన్నం పిచ్చిరెడ్డి,జి. బాబురావు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు కంచర్ల వెంకట నరసయ్య, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ ,సొసైటీ చైర్మన్లు మూల్పూరి.శ్రీనివాసరావు,శీలం అక్కిరెడ్డి, వెన్నపూస కృష్ణారెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు తల్లపురెడ్డి నాగిరెడ్డి,మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పంబి.సాంబశివరావు,శీలం వెంకటరామిరెడ్డి, యరమల. శ్రీనివాస్ రెడ్డి, నన్నపనేని రామారావు,రాజీవ్ గాంధీ,పెద్దమళ్ళ.మోహన్ రావు, పాండురంగారావు, ఎస్ కే జాన్ బాషా,వేమిరెడ్డి.వెంకట్ రెడ్డి, యన్నం. వెంకటేశ్వర రెడ్డి,వెంకటరత్నం, లక్ష్మణ్, రాంబాబు, వేమిరెడ్డి రామిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, క్లస్టర్ ఇంచార్జ్ లు,వివిధ అనుబంధ సంఘ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 15 నాటికి సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేసి

## -ప్రారంభానికి సిద్ధం చేయండి అధికారులను ఆదేశించిన

## -రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**




మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ వెనుపూసల సీతారాములు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్,జిల్లా నాయకులు కోడలి గోవిందరావు,ఈఊరి శ్రీనివాస్ రెడ్డి,కుక్కల హనుమంతరావు వినతి మేరకు అధికారులను ఆదేశించి పనులు పూర్తి చేసి ప్రారంభించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించడం జరిగింది.ఈ సందర్భంగా వర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు కొత్త కళా సంతరించుకొనున్న నేలకొండపల్లి మండల కేంద్రం.ఈ సందర్భంగా నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ...మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేసి ప్రారంభించడం మండల ప్రజలకు ఆనందకరమని అన్నారు.మంత్రి పొంగులేటి సర్వతో అభివృద్ధి పనులు త్వరగా ప్రారంభమవుతున్నాయని అన్నారు.రాష్ట్ర మంత్రి పొంగులేటి చేస్తున్న పనులకు ప్రజలు ఆకర్షితులవుతున్నారని అన్నారు.రాబోయే కాలంలో మంత్రి పొంగులేటి చేస్తున్న పనులను చూసి ప్రజలు ఆనంద పడుతున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు.

# కవి కాళోజీ సేవలు మరవలేనివి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రజా కవి కాళోజీ నారాయణరావు సేవలు మరవలేనివి అని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య పేర్కొన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో కాళోజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాళోజీ తన రచనలతో ఉద్యమానికి స్ఫూర్తి నింపినట్లు తెలిపారు. ప్రజలను చైతన్యం చేసేందుకు ఆయన సాహిత్యం ఎంతో పని చేసిందని అన్నారు. ఆయన పుట్టిన రోజు ను తెలంగాణ భాషా దినోత్సవం ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది తో పాటు పలువురు పాల్గొన్నారు.



# విద్యుత్ అంతరాయం

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:**



ఖమ్మం రూరల్ మండలంలో ఉదయం 09 :00 గం నుండి 12:00 వరకు విద్యుత్ అంతరాయం కలదు .లి33/11 కెవి పెద్ద తండా సబ్స్టేషన్ మరియు 33/11, కెవి గుర్రాలపాడు సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి బైపాస్ మరియు 11 కెవి వెంకటగిరి ఇండస్ట్రీల్ ఫీడర్స్ లలో మయింటెన్స్ కలదు.కావున చిన్న తండా,నాయుడు పేట,సూర్య నగర్, తేజ్ నగర్, తల్లేశ తండా కేఎల్ఆర్ బృందావనం, రాఘవేంద్ర నగర్, సాయి నగర్, గాయత్రి నగర్ సింహాద్రి నగర్ ,సత్యనారాయణ పురం, కొత్తూరు, శ్రీరామ్ నగర్, లక్ష్మి బృందావనం,వెంకటగిరి ఇండస్ట్రీస్, తెల్దారపల్లి ఇండస్ట్రీస్, పరిధి లలో విద్యుత్ సరఫరా కి అంతరాయం ఉంటుంది.కావున గృహ వినియోగదారుల , వ్యాపార వినియోగదారులు గమనించి సహకరించాలని విద్యుత్ ఏఈ ప్రభాకర్ తెలిపారు.

# శ్రీ చైతన్య లో ఘనంగా తెలంగాణ తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



**సూర్య ప్రతినిధి ఖమ్మం**

తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమం యొక్క ప్రతిధ్వని కాళోజి.స్థానిక మమతా ఆసుపత్రి రోడ్డులోని శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాల నందు ప్రజా కవి "రఘువీర్ నారాయన్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరామ్ రాజా కాలోజీ" జన్మదిన దినాన్ని పురస్కరించుకొని మంగళవారం ఘనంగా తెలుగు భాషా దినోత్సవం జరిపించారు. పాఠశాలల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ నిజాం దమననీతికి, నిరంతత్వానికి, ఆరాచక పాలనకి వ్యతిరేకంగా అతను తన కలం ఎత్తాడని తన బ్రతుకంతా తెలంగాణకి ఇచ్చిన మహనీయుడని, వైతాళికుడని ప్రశంసించారు. పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ అన్యాయాన్ని ఎదిరించిన వాడే నాకు ఆరాధ్యుడని గర్వంగా చెప్పిన విప్లవవాది అనీ, ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాలోజీ నారాయణరావు అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ తనను ఆదర్శంగా తీసుకొని తెలుగు భాషకు కృషి చేయాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తెలుగు భాషకు కృషి చేసిన చిరస్మరణీయుడని ప్రశ్నించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, వ్యక్తిత్వ పోటీలు నిర్వహించి, బహుమతి ప్రధానోత్సవం జరిగింది. కొందరు విద్యార్థులు వేషధారణతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డి. జి. ఎం. చేతన్ మాదుర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపల్స్ టిఎస్ఎల్ఎన్ శర్మ, నాగప్రవీణ, ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపల్స్ రామకృష్ణారెడ్డి, డీన్స్ కె.వి.ఆర్, హరినాథ రెడ్డి, సత్యనారాయణ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల పోటీలో సిపిఐ

**-పార్టీ శ్రేణులు ఎన్నికలకు సమాయత్తం కావాలి**

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి బానుప్రసాద్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

రాబోయే కాలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత కమ్యూనిస్ట్ పార్టీ పోటీలో ఉంటుంది అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి బాను ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం సిపిఐ మండల కౌన్సిల్ మరియు ముఖ్య కార్యకర్తల సమావేశం ను కర్నాటి కృష్ణయ్య భవనం నందు కామ్రేడ్ బాగం నరసింహారావు అధ్యక్షులు గా నిర్వహించారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ...కార్మిక, కర్షక,కష్టజీవుల పక్షాన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ అనగారిన వర్గాల పక్షాన పోరాడేది ఎర్రజెండా అని అన్నారు. అధికారంలో ఉన్న లేకున్నా నిరంతరం ప్రజల పక్షాన నిలబడేది కమ్యూనిస్టు పార్టీ అని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ శ్రేణులు తగు రీతిలో సమాయత్తం కావలని కోరారు. జిల్లా పార్టీ నిర్ణయం మేరకు పొత్తులు ఉంటాయని తెలిపారు.

బీసీ రిజర్వేషన్ రాకుండా తమ రాజకీయ అవకాశవాదంతో కేంద్ర ప్రభుత్వం మోకలడ్డుతుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు శాసనసభలో బిల్లు ఆమోదించిన రాజ్యాంగ సంస్థలను తమ జేబు సంస్థలతో వాడుకుంటూ బిల్లు ఆమోదం కాకుండా అడ్డుకుంటుందని తెలిపారు...కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవకతవకలపై విచారణ జరిపిన పిసిగోష్ నివేదిక బిఆర్ఎస్ అవినీతిని చర్యలు తీసుకునే అవకాశం ఉన్న మరింత పారదర్శకత కోసం సిబిఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం కోరడం స్వాగతించాల్సిన విషయం అని అన్నారు. రైతులు యూరియా దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్న క్రమంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని అభాసపాలు చేయాలని లాలూచీ రాజకీయాలను మానుకోవాలని. రాష్ట్రానికి సరిపడా యూరియా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల



కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శులు మల్లెబోయిన ఉపేందర్,మాళ్లోతు అయోధ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, మండల నాయకులు పాలపాటి ఆశోక్,చావా గణపతి,రాయల మాధవ్ రావు, పొలంపల్లి నారయణ,ఆలేటి మహేష్, మేకల పుల్లయ్య,కుంచం బిక్షం,బాలిన కృష్ణంరాజు, ఆనంతు పుల్లయ్య, పాలకుర్తి తిరపతిరావ, కాశయ్య,బాలిన నారయణ,చిలివేరు రేణుబాబు,వల్లాల కృష్ణ, బాలేబోయిన వేంకన్న, చేన్నబోయిన మల్లయ్య, తమ్మిశేట్టి మమతా తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు నియోజకవర్గ చిన్నారులకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత షూస్ పంపిణీ

**-మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు సేవా కార్యక్రమానికి శ్రీకారం,-కూసుమంచి మండలంలోని 62 పాఠశాలల్లో 1700 జతల షూస్ పంపిణీ**

**కూసుమంచి/ఖమ్మం, సెప్టెంబర్-09**

పాలేరు నియోజకవర్గంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువ ుతున్న చిన్నారులకు ఉచితంగా షూస్ పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర రెవె న్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొం గులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ శ్రీకారం చుట్టింది. మంగళవారం కూసుమంచి మండలం నరసింహుల గూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మంత్రి స్వయంగా 1 నుంచి 5వ తరగతి చదువుతున్న బాలబాలికలకు షూస్ అందజేశారు. మిగిలిన ప్రాంతాల్లో ఆయా ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ నిర్వహించారు. కూసుమంచి మండలంలోని 62 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 1700 జతల షూస్ పంపిణీ చేశారు. కొత్త షూస్ అందుకున్న చిన్నారులు ఆనందంతో కళకళలా డారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ " మంత్రి



పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎల్లప్పుడూ పేదల అంటే మక్కువ చూపే నాయకుడు. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ ట్రస్ట్ తీసుకుంటున్న ఈ తరహా చర్యలు చిన్నారుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా నిలు స్తాయి. ఒక చిన్న అవసరాన్ని తీర్చడం ద్వారా పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచడం మంత్రి ప్రత్యేకత". తల్లిదండ్రులకు వ్యయ భారాన్ని తగ్గిం చడంలో, చిన్నారులకు సౌకర్యం కల్పించడంలో పెద్ద సహాయం. ఇలాం టి సేవా చర్యలు మరిన్ని జరగాలని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు.

# స్వర్గీయ మోహన్ కుటుంబానికి 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం

**కల్లూరు సూర్య న్యూస్ సెప్టెంబర్ 8 :**



మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన వేము మోహన్ బాబు ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే ఇతనికి భార్య రాజకుమారి కుమారుడు మధు (10) కుమార్తె మధుర (8) అనే ఇద్దరు చిన్నారులు ఉన్నారు విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన దేవరపల్లి పట్టాభి ద్వారా వారి అనుచరులు మోహన్ సతీమణి రాజకుమార్ కి మంగళవారం ఖర్చులు నిమిత్తం వారి నివాస గృహానికి వెళ్లి రూ 25 వేల రూపాయలను వారికి అందజేశారు ఈ కార్యక్రమంలో దేవరపల్లి వెంకట్రావు నలజాల హరీష్ బీరవల్లి పురుషోత్తం బీరవల్లి సుదర్శన్ బీరవల్లి అర్జున్ మేకల రంగా అల్లు సుదర్శనం బీరవల్లి రత్నం గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# త్రివేణిలో కాళోజి జయంతి వేడుకలు

**-పుట్టుక నీది -చావు నీది బ్రతుకంతా దేశానిది...**









**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్...**

అంటూ తెలంగాణ మాండలికంలో చక్కని కవితలు అల్లిన విశ్వ మానవ కవి కాళోజీ నారాయణరావు. ఆయన జయంతిని తెలంగాణ మాండలిక భాషా దినోత్సవం గా ప్రతి సంవత్సరం జరుపుకుంటాం ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాల్గొని కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. స్థానిక తెలుగు సొగసును మాతృభాషలోని తీయదనాన్ని ప్రతి ఒక్కరు ఆనందించాలని ప్రపంచంలో ఎన్ని భాషలు నేర్చుకున్నా మాతృభాషకున్న ప్రత్యేకత తరగదని అన్నారు. అనంతరం పాఠశాల స్థాయిలో జరిగిన వ్యాస రూప, వక్తృత్వ మరియు కవితల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పరభాష జ్ఞానాన్ని సంపాదించి ఏ ప్రాంతంలోనైనా బ్రతకగలిగేలా మనం ఎదిగినప్పటికీ మాతృభాష యొక్క మూలాలను మరవరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు త్రివేణి పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజాకవి కాళోజీ సేవలు చిరస్మరణీయం...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**





ప్రజా చైతన్యమే లక్ష్యంగా మహాకవి కాళోజీ నారాయణ రావు రచనలు సాహితీవేత్తగా సమాజానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ప్రజాకవి స్వర్గీయ కాళోజీ నారాయణరావు 111 వ జయంతి సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, ప్రజాకవి కాళోజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ జీవిత చలనశీలి కాళోజి అని, పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడు, వైతాళికుడు కాళోజి అని అన్నారు. ప్రజాకవి కాళోజీ నారా యణరావును యువత ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా ఎదగాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్టెమ్ స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్‌లో "తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు"

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):

స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో ప్రజా కవి, ప్రజాస్వామ్యవాది, మానవతావాది, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని కాళోజీ చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించి తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ, కాళోజీ తెలంగాణ ప్రాంత విలువైన సాహిత్యపు ఆస్తి అని, పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిదే అన్న కవి అంటూ అన్యాయాన్ని ఎదిరిస్తే నా గోడవకు సంతృప్తి, అన్యాయం అంతరిస్తే నా గోడవకు ముక్తి ప్రాప్తి, అన్యాయాన్ని ఎదిరించినోడే నాకు ఆరాధ్యుడని సూటిగా చెప్పిన మానవతావాది కాళోజీ అంటూ నిజాం నిరంకుశ పాలనలో అణిచివేయబడిన తెలంగాణ యాస, భాషలు నేడు పాఠ్యపుస్తకాలలో పాఠ్యాంశాలుగా పొందుపరచి మన యాస, భాషలకు అద్భుతమైన గౌరవం తెచ్చుకున్నామని మన ప్రాంత మాండలికాలను, యాసను బావితరాలకు అందించాలని తెలియజేస్తూ అందరికి తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తన జీవితకాలం ఎక్కడ అన్యాయం ఉన్నా, అణచివేయబడుతున్న తాడిత, పీడిత ప్రజల పక్షాన నిలబడి సమాజంలోని సమకాలిన అంశాలను తన కవితలుగా తెలంగాణ యాస, భాషలలో చూపిస్తూ తెలంగాణ భాషా




సౌందర్యాన్ని అందరికి అర్థమైయ్యేలాగా సామాజిక చైతన్యాన్ని కలిగించిన ఉద్యమకవి అంటూ వారి సాహిత్య సేవను, పోరాటజీవితాన్ని, ప్రజాహితాన్ని తెలియజేస్తూ అందరికి తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. తెలంగాణ భాషా దినోత్సవ సందర్భంగా స్కూల్‌లో విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలను నిర్వహించి వాటిలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను అందజేసి వారిలో తెలంగాణ భాష పట్ల, తెలంగాణ కవుల పట్ల గౌరవాన్ని, ఆసక్తిని పెంపొందింపజేస్తూ వారిలో ఉత్సహాన్ని నింపుతూ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.వి.ఆర్ .మురళీమోహన్, ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీదే అప్రజాస్వామిక పాలన

## -జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):.

ఓట్ల చోరీతో గద్దెనెక్కి హామీలు ఏమార్చి11 ఏండ్ల నుండి దేశంలో బిజెపి అప్రజాస్వామిక పాలన సాగుతోందని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆరోపించారు. ఖమ్మంలో కాంగ్రెస్ పాలనపై బీజేపీ చేసిన ధర్నాను ఖండిస్తూ సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ... బిజెపి మోడీ పరిపాలన ఎలా ఉందంటే వారు అధికారంలోకి వచ్చే ముందు కేంద్రంలో అనేక డోల్ల హామీలను ప్రకటించి దొడ్డి దారిన అధికారంలోకి వచ్చారు బిజెపి అధికారం లోకి వచ్చి నేటి 11 సంవత్సరాలు దాటింది ఆనాడు బిజెపి అధికారం చేపట్టడానికి ఈ దేశంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నల్లధనన్ని వెలికి తీసి ప్రతి పేదవాడు అకౌంట్లో 15 లక్షలు జమ చేస్తానని, స్విస్ బ్యాంకులో మూలుగుతున్న నల్లధనాన్ని ఇండియాకు రప్పించి ఇండియా కష్టాలు తీరుస్తానని అనేక బూటకపు మాటలు చెప్పి అధికారాన్ని చేపట్టారని విమర్శించారు.ఆనాటి నుంచి ఈనాటి వరకు కూడా ఏ ఒక్క హామీని నెరవేర్చపోగా రాజ్యాంగాన్ని నిర్వీర్యపరిచి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి పాలనపై ప్రజలు ఇసుకుపోతే అది గమనించి నా మోదీ మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో దొంగ ఓట్లు సృష్టించుకుని కొంతమంది దొంగల్ని కలుపుకొని కేంద్రంలో అధికారాన్ని చేపట్టి రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నారు,మీరుకూడా కాంగ్రెస్ పాలనపై విమర్శించే స్థాయికి వచ్చారా అని అన్నారు .

ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రెండేళ్లలోనే అనేక సంక్షేమ పథకాలు ప్రకటించి ఈ రాష్ట్రాన్ని అగ్రగామిలో నిలిపి రాష్ట్రన్ని అభివృద్ధిలో పరుగులు తీస్తున్న కాంగ్రెస్ పాలన మీకు నచ్చక పోవడానికి ప్రధాన కారణం మీలాగా కాంగ్రెస్ పార్టీ దోచుకు తినదని దోచుకునే అవలంబన కాంగ్రెస్ పార్టీకి అలవాటు లేదన్నారు. సిగ్గుమాలిన వ్యవహారాలన్నీ మానుకొని జాగ్రత్తగా ఉంటే మంచిదన్నారు.ఈ రాష్ట్రంలో దేశంలో రాహుల్ గాంధీ ఆలోచన విధానంతోనే ఈనాడు బీసీ డిక్లరేషన్ తీసుకువచ్చి బీసీలకు రాజకీయాలలో ఉద్యోగాలలో అవకాశాలు కల్పించడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుంటే మీరు దాన్ని కాలయాపన చేసి బీసీ రిజర్వేషన్స్ అమలుపరచకుండా అడ్డుపడుతున్నారని ,అడ్డుపడటమే కాకుండా అనేక అడ్డగోలు విమర్శలు చేస్తున్నారు.. తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. మీ మోదీ పరిపాలనలో ప్రజలు ఏ రకంగా అవస్థ చెందుతున్నారని ,మొన్న బీహార్ లో మీ వ్యవహార శైలిని ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. మీలాగా దొంగ ఓట్లతో మేము అధికారంలోకి రాలేదు అని ,అలాంటి పని మేము చెయ్యం మీరంతా దొంగలు కాబట్టి దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చారని తెలియజేస్తున్నాను అది గమనించి మీరు ఈ రాష్ట్రంలో నడుచుకోవాలని లేని పక్షంలో ప్రజలు మీపై తిరగబడి మిమ్మల్ని ఎవర్ని కూడా బయట తిరగకుండా రాళ్లతో చెప్పులతో కొడతారని తెలియజేస్తున్నాను తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

# హెచ్ఐవి, ఎయిడ్స్ పై కళా ప్రదర్శన

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ వారి పర్యవేక్షణలో డీఎంహెచ్‌వో డా. కళావతి భాయ్ హెచ్ఐవీ (ఎయిడ్స్), సుఖ వ్యాధుల నియంత్రణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ మరియు రైల్వే స్టేషన్లో వైద్య,ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శనను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మంగళవారం నుండి తిరుమలయపాలెం మండల పరిధిలోని బీరోలు సుబ్లేడ్ గ్రామంలోని గ్రామపంచాయతీ సెంటర్లో చెరుకుపల్లి ప్రేమకుమారి కళాబృందం హెచ్ఐవి సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు రక్తదానం తల్లి నుండి బిడ్డకు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు హెచ్ఐవి సోకిన వ్యక్తికి మందులు వాడటం యువత చెడు దారిలో పోకుడదని పెడదారిన పట్టకూడదని ఆట,పాట ద్వారా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులు చెరుకుపల్లి ప్రేమకుమారి, పల్లె సుద్దులు కాంపాటి శ్రీను నారాటి చంద్రమోహన్ తోటపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాకవి కాళోజీ నారాయణరావుకు ఘన నివాళులర్పించిన ముఖ్యమంత్రి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి





ఢిల్లీ: ప్రజల్లో చైతన్య దీప్తిని రగిలించి జీవితాంతం వారి గొంతుకగా బతికిన ప్రజా కవి శ్రీ కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని.. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో కలిసి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఘన నివాళులర్పించారు. స్వరాష్ట్ర ఉద్యమానికి తన రచనలతో స్ఫూర్తిని నింపిన మహనీయుడని స్మరించుకున్నారు.ఉప రాష్ట్రపతి ఎన్నిక నేపథ్యంలో ఎంపీలకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం ఈరోజు ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వారితో కలిసి అల్పాహారం స్వీకరించి.. ఓటింగ్ పై దిశా నిర్దేశం చేశారు.

# లోక్ సభ స్పీకర్ ను కలిసిన ముఖ్యమంత్రి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి





ఢిల్లీ: లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మంగళ వారం పార్లమెంట్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఓటేశాక.. తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీలతో వెళ్లి భేటీ అయ్యారు.

# కమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

ఢిల్లీ: కమ్యూనికేషన్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ స్టాండింగ్ కమిటీ సమావేశం మంగళవారం ఢిల్లీలో నిర్వహించగా..ఆ కమిటీ సభ్యులైన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. ఉప రాష్ట్రపతి ఓటింగ్ అనంతరం ఈ సమావేశానికి వెళ్లి.. డిజిటల్ భారత్ నిధి (డీబీఎన్) కింద ప్రభుత్వ, ప్రైవేట్ రంగం అమలు చేస్తున్న ప్రాజెక్టుల పనితీరుపై సమీక్ష జరగ్గా..సూచనలు చేశారు. కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో బీఎస్ఎన్ఎల్, రైల్ టెల్, పిజిసిఐఎల్, ఆర్ జిల్ తదితర ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులతో కీలక అంశాలపై చర్చించారు.

# శాంతియుత నిరసనలపై పోలీసు కేసులా...?

## -ఖమ్మం పోలీసుల అత్యుత్సాహం, -సిపిఐ జిల్లా సమితి ఆరోపణ



**ఖమ్మం :సూర్య మేజర్ న్యూస్....**

శాంతియుతంగా తమ నిరసనను లేదా డిమాండ్ను ప్రభుత్వానికి తెలియజేస్తే పోలీసులు కేసులు నమోదు. చేయడం ఆక్షేపణీయమని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మం జిల్లా సమితి తెలిపింది. సిపిఐ జిల్లా సమితి పక్షాన జిల్లా కార్యదర్శి దండి సురేష్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శాంతియుతంగా కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేయడం జరిగిందని ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరామని ఈ సందర్భంగా ప్రజలకు కానీ అధికార కార్యక్రమాలకు కానీ ఎటువంటి అంతరాయం కలిగించ లేదని సురేష్ తెలిపారు. ఆందోళన చేస్తున్న సమయంలో కలెక్టరేట్కు వచ్చిపోయే సామాన్య ప్రజలకు, అధికారులకు, ట్రాఫిక్కు ఎటువంటి ఆటంకం కలిగించలేదని కలెక్టరేట్ ఎదుట గల రెండు గేట్లలో ఒక గేటు తీసే ఉన్నా తమ కార్యకర్తలు ఎవరు లోపలికి వెళ్లే ప్రయత్నం కూడా చేయలేదన్నారు. రాష్ట్ర పిలుపు కావడం, పోలీస్ అధికారులు తమ నాయకత్వాన్ని కార్య క్రమ సమాచారం అడిగినప్పుడు వివరాలు తెలపడంతో పాటు శాంతియుతంగా కార్యక్ర మాన్ని నిర్వహిస్తామని ఎక్కడ ఎవరికి ఇబ్బంది కలగనివ్వమని తెలిపి అదేవిధంగా ఆందోళన చేస్తే ఎందుకు పోలీసులు కేసులు నమోదు చేశారని ఆయన ప్రశ్నించారు. ఖమ్మం పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసు కువస్తున్న వారిపై కేసులు నమోదు చేయ డం మానుకోవాలన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 32 జిల్లాల్లో కలెక్టరేట్ల వద్ద ఆందోళనలు జరిగాయని ఒక ఖమ్మంలోనే కేసులు నమోదు చేయడం శోచనీయమన్నారు. ఖమ్మం పోలీసులు తీరు మార్చుకోకుంటే ప్రజల పక్షాన తగు రీతిలో -స్పందించక తప్పదన్నారు. ప్రజాసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేయడం కమ్యూనిస్టులుగా మా బాధ్యత అని కేసులకు, నిర్బంధాలకు భయపడి రాజీపడబోమని సురేష్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ ఆందోళనలు కొనసాగుతూనే ఉంటాయని తెలిపారు.

# క్రాంతి కళాశాలలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



**వైరా సూర్య ఆర్సీబీః**

రాగూర్ విద్యా సంస్థలైన శ్రీ క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాళోజీ నారాయణరావు చిత్రపటానికి విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ భాషలోని యాసను మాధుర్యాన్ని తన రచనలలో పొందుపరచి తెలంగాణ వానిని ఎలుగెత్తి చాటిన ప్రజాకవి, ప్రజల మనిషి, చైతన్య మూర్తి కాళోజీ అని, పుట్టుక నీది చావు నీది... బ్రతుకంతా దేశానిది అంటూ ఆయన జీవిత కాలమంతా ప్రజా ఉద్యమాలకు ధారపోసిన మహా మనిషి అని, అన్యాయాన్ని ఎదిరించిన కాళోజీ కలము నుండి జాలువారిన ఒక్కొక్క అక్షరం ఒక్కొక్క తూట... భావితరాలకు పోరాట స్ఫూర్తిని నింపిన నిరసన కెరటం అని నినాదించిన మహానీయుడు కాళోజీ అని పేర్కొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. విద్యాసంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లింగారావు, మజీద్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా ప్రభుత్వ పాలన.....

-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి...
-కాటమయ్య రక్షక కిట్లను గీత కార్మికులు వినియోగించాలి...
-అర్హులందరికీ విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు...
-కూసుమంచి మండలంలో అభివృద్ధి పనుల శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసి, క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, కాటమయ్య కిట్లను ఇందిరమ్మ మహిళా శక్తి పథకం క్రింద క్రిస్టియన్ లకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి......





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం పాలేరు నియోజకవర్గంలో మంత్రి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. పర్యటనలో భాగంగా కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. నర్సింహులగూడెం గ్రామంలో కిష్టాపురం నుండి నర్సింహులగూడెం వరకు రూ. 1.33 కోట్ల రూపాయలతో చేపట్టనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు, కిష్టాపురం నుండి పోచారం వరకు రూ. 1.61 కోట్ల రూపాయలతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, కిష్టాపురం నుంచి ముత్యాలగూడెం వరకు రూ. 2.40 కోట్ల రూపాయలతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. జుజ్జులరావుపేట గ్రామంలో రూ. 88 లక్షలతో జుజ్జులరావుపేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి మల్లాయిగూడెం పిఆర్ రోడ్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కిష్టాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న మామిడి నాగమ్మ ఇందిరమ్మ ఇంటిని మంత్రి పరిశీలించారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఇసుక ఇస్తున్నారా, మొదటి విడత లక్ష రూపాయలు జమ అయ్యాయా అని లబ్దిదారుని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణం పూర్తయి క్రమంలో విడతల వారిగా 5 లక్షలు ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. కూసుమంచి జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. కూసుమంచి తహసిల్దార్ కార్యాలయంలో శాండ్ బజార్ ను ప్రారంభించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకే ఇసుక అంది ంచాలని సదుద్దేశంతో ఒక టన్ను గోదావరి ఇసుకను రూ. 1100 కే అందించనున్నట్లు మంత్రి తెలిపారు. స్థానికులకు ఇతర అవసరాలకు టన్ను ఇసుక రూ. 1300కి విక్రయించడం జరుగుతుందని అన్నారు. ఎక్కడా తప్పులు జరగకుండా అధికారులు పనిచేయాలని, చిన్న తప్పు జరిగిన ఉపేక్షించేది లేదని మంత్రి అన్నారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేలకొండపల్లి మండలంలో 42, ఖమ్మం రూరల్ మండలంలో 82 మొత్తం 124 మంది లబ్ధిదారులకు కాటమయ్య రక్ష కిట్లు పంపిణీ, కూసుమంచి మండలానికి చెందిన 18 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ, పాలేరు నియోజకవర్గ ంలోని అన్ని మండలాలకు చెందిన 20 మంది క్రైస్తవ మహిళా లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకపోయిన ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఎనిమిది లక్షల పందొమ్మిది వేల కోట్ల అప్పు రాష్ట్రంపై మోపిందని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు భరోసా కల్పించామని అన్నారు. రైతులకు మద్దతుగా 21 వేల కోట్లతో 2 లక్షల వరకు పంట రుణమాఫీ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ, క్వింటా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిన రేషన్ కార్డు సమస్యలను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కరించి 7 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. కొత్త రేషన్ కార్డులతో పాటు, రేషన్ కార్డుల్లో సభ్యుల చేర్పులు చేశామన్నారు. పేదలకు అండగా ఉండే మన ప్రభుత్వం మొదటి విడతగా రాష్ట్రంలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని అన్నారు. నియోజకకగానికి 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు, త్వరలో రెండో విడత ఇస్తామని అన్నారు. విడతల వారిగా రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని మంత్రి అన్నారు. పేదవారికి కష్టం కలగకుండా ఈ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుకుంటూ, పేదవాడికి ఇచ్చిన ప్రతి మాటను ప్రభుత్వం నెరవేర్చుతుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మైనింగ్ అధికారి శంకర్ పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్ అండ్ బి ఇఇ పవార్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, మండల వ్యవసాయ అధికారిణి వాణి, ఎంపీడీవో రామ చంద్రావు, ఏపీఓ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, జొన్నలగడ్డ రవికుమార్, ఆఫీస్ ఉద్దీన్, బజ్జురి వెంకటరెడ్డి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, సి డి సి చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, చాట్ల పరశురాం, అలింగ లింగారెడ్డి, సుధీర్ రెడ్డి, మారోజు భీష్మ చారి, చేన్ను వెంకట్ రమణ తదితరులు పాల్గొన్నారు.











# మాలల ఓట్లు వేసి గెలిపిస్తే

-తడి బట్టలతో మాలల గొంతు కోసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం
-మన మాల విద్యార్థులకు ఉద్యోగాల్లో తీవ్ర అన్యాయం
-నష్టపోతున్న మాల విద్యార్థులు, -కాంగ్రెస్ పార్టీ లో ఉన్న మాలలు ఎవరికి ఓట్ వేయాలో అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నారు, -రేవంత్ రెడ్డి మాలలకు ఉద్యోగాలలో జరుగుతున్న నష్టాన్ని వివరించి మాలలకు న్యాయం చేయాలి లేకపోతే , - బిఆర్ఎస్ ప్రభుత్వనికి పట్టిన గతే
-రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుంది, -తెలంగాణ మాల మహానాడు జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్ డిమాండ్

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

సెప్టెంబర్ 9 ఎస్సీ వర్గీకరణ వల్ల జీవో నెంబర్ 99తో.. ఎస్సీలను మూడు గ్రూపులుగా విభజించినారని గ్రూప్ త్రీ లో 26 ఉప కులాలను చేర్చినారని.. గ్రూప్ త్రీ లో చేర్చిన ఉప కులాలకు రోస్టర్ 22 గా కేటాయించినారని అది ఉమెన్ గా మాత్రమేనని.. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పేరుతో అనాదిగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న మాల సామాజిక వర్గాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తడి బట్టతో తెలంగాణలోని నలభై లక్షల మంది మాల సమాజం గొంతు కోసినారని. దీని వెంటనే సవరించాలని.. తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ మందల భాస్కర్.. గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల



జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్ (బాలన్న ).. తెలంగాణ మాల యూత్ జేఏసీ అధ్యక్షులు డాక్టర్ వీరస్వామి.. ఉస్మానియా యూనివర్సిటీ "హంస" అధ్యక్షులు నామా సైదులు.. గ్రేటర్ హైదరాబాద్ మాల ఉద్యోగ సంఘాల కోఆర్డినేటర్ కే. బాలకృష్ణతో కూడిన ప్రతినిధి బృందం.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితులు.. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో కలిసి. ఎస్సీ వర్గీకరణ వల్ల మాల విద్యార్థులు మాల ఉద్యోగులు మాల నిరుద్యోగులు కోల్పోతున్నా రిజర్వేషన్లను ఈ ఐదు నెలల్లో జరిగిన విద్య అడ్మిషన్లలో జరిగిన అన్యాయాన్ని నరేందర్ రెడ్డికి వివరించారు... ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ విషయం మీద తప్పకుండా మంత్రివర్గ ఉప సంఘం ను కూడా కలిసి జీవో 99 వల్ల జరిగే నష్టాన్ని వివరించాలని.. నేను కూడా స్వయంగా ముఖ్యమంత్రిగా దృష్టికి ఈ సమస్య తీసుకెళ్తానని. తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ప్రతినిధి బృందం సభ్యులకు హామీ ఇచ్చారు.

# రైతులకు యూరియా ఇచ్చి ఆదుకోండిమహా ప్రభో

**కల్లూరు సూర్య న్యూస్ సెప్టెంబర్ 9 :**

మండల పరిధిలోని చెన్నూరు, పెద్ద కోరుకొండి ,చిన్న కోరుకొండి పోచవరం, గ్రామాలలో రైతు వేదికలు సొసైటీలు వద్ద మంగళవారం యూరియా కోసం కర్షకునికి కష్టం వచ్చింది చాలీచాలని యూరియాతో ఈ తరుణంలో యూరియా వేసేందుకు రైతుకు అవసరాలు నిమిత్తం పంటకు వేసేందుకు యూరియా అందుబాటులో లేనందున వస్తుందని తెలుసుకొని తెల్లవారుజామున 3గంటల వద్ద నుండి వేచి ఉండి ఆరు గంటలకే కూపన్లు అయిపోవడంతో నిరాశతో ఆగ్రహానికి గురై ఏఈఓ ఏవో సీఈఓ లపై వాగ్వాదానికి దిగారు. ఈ తరుణంలో పంటలకు సరిపోను యూరియా చల్లాల్సి ఉన్నందున రైతులు యూరియా వచ్చిందని తెలుసుకొని ఒకేసారి గుంపులతో, తోపులాటలు చేశారు. సాగు చేసిన పంటలకు చల్లేందుకు ఒక బస్తా ఎరువు కూడా దొరకటానికి కష్టంగా మారింది. యూరియా వేయకపోతే ఆశించిన దిగుబడి రాక పంట పెట్టుబడి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతుల పేర్కొంటున్నారు జిల్లాస్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు ఆ క్రమ పద్ధతిలో రైతులను



ఓదార్చే విషయమై ఎంత ప్రయత్నం చేసిన వినే అవకాశము లేకపోయింది సొసైటీలు వద్దకు ఎరువులు వస్తున్నాయని తెలుసుకొని తెల్లవారుజామునే చేరుకొని కూపన్లను తీసుకుంటున్నారు. చాలీచాలని ఎరువులు రావడం వల్ల సొసైటీలు వద్ద పోలీస్ బందోబస్తు నడుమ ఎరువులను పంపిణీ చేస్తున్నారు. మండల పరిధిలోని చెన్నూరు ,పోచవరం, చిన్న కోరుకొండి ,సొసైటీలు ,వద్ద పెద్దకోరుకొండి లోని రైతు వేదిక వద్ద పోలీస్ బందోబస్తు నడుమ ఎరువుల బస్తాలను పంపిణీ చేశారు. చాలీచాలని ఎరువులు బస్తాల వలన మరోసారి వస్తాయని చెప్పడంతో వివాదం సద్దుమణిగింది కల్లూరు ఎస్సై డి హరిత సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తు లింగయ్య, ఏవో రూప, ఏఈఓ,వెంకటలీల, వెంకట్ ఆధ్వర్యంలో ఎరువుల బస్తాలను పంపిణీ చేశారు. అనన్యకాకుండా క్యూలో నిలబడి నిలబడే ఓపిక లేక మహిళలు రైతన్నలు కుప్ప కూలిపోయిన ఘటన కూడాలు కూడా ఎదురయ్యాయి.

# ధర్నాలో అస్వస్థకు గురైన అజ్మీర భారతిని పరామర్శించిన నేతలు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం జరిగిన ధర్నాలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా మహిళా అధ్యక్షురాలు అజ్మీర భారతి అస్వస్థతకు. గురై తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న, అజ్మీర భారతిని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ మహిళా అధ్యక్షురాలు స్వామినేని భవాని చౌదరి, జిల్లా అధ్యక్షుడు జీవరత్నం, జిల్లా ఉపాధ్యక్షురాలు రేల పుల్లమ్మ, గౌరవ సలహాదారు వేముల ఉపేంద్ర, ప్రధాన కార్యదర్శి గుడిబండ సురేష్, వికలాంగుల హక్కుల పోరాట సమితి ఖమ్మం టౌన్ అధ్యక్షురాలు భూలక్ష్మి, తిరుమలయపాలెం వికలాంగుల హక్కుల పోరాట సమితి మహిళా అధ్యక్షురాలు ఎస్ డి సైదాబీ పరామర్శించారు.

# ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రి తన్నీరుతో కలిసి శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండకు పరామర్శ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



అనారోగ్యానికి గురై నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారిని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తదితర ప్రముఖులు మంగళవారం సాయంత్రం పరామర్శించారు,ఆయన త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే,ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యే మాణిక్ రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవీప్రసాద్, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు మధుసూదనాచారిని పరామర్శించారు.

# వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఖమ్మం బృందావనం గార్డెన్ నందు మంగళవారం బిఆర్ఎస్ నాయకుడు బాసిపొంగు వెంకటేశ్వర్లు కుమార్తెలు కీర్తన,జోస్య ల నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరై వారిని ఆశీర్వదించిన చిరుమామిళ్ల రవికిరణ్,నగర అధ్యక్షులు పగడాల నాగరాజు..నాయకులు కోప్పెర నరసింహారావు,దడాల రఘు,కోడి లింగయ్య,ఎర్రా అప్పారావు,ప్రచార కార్యదర్శి షకీనా,ఆరెంపుల వీరభద్రం,దయాకర్,ఉస్మాన్, కృష్ణ,సాగర్ ,అశోక్,వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ధావఖానా పై సబ్ కలెక్టర్కు సిపిఎం పార్టీ నాయకులు తన్నీరు వినతి

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 9 :**



సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ వినతి పత్రం ఇచ్చిన అనంతరం తన్నీరు క్రిష్ణార్జునరావు మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో గ్రామాల్లో మండల కేంద్రంలో విషజ్వరాలు విపరీతంగా పెరుగుతున్నాయి.దానికి అనుగుణంగా ఇప్పుడు వున్న పాత ధావఖాన లో సరైన వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు రోగులు కూడా ఇబ్బందులు పడుతున్నారు ఒక్కోమంచంమీద ఇద్దరు రోగులు ఉన్నారు,సరైన వైద్య సదుపాయాలు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు పూర్తి స్థాయిలో వైద్యులు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు.అలాగే ఆసుపత్రి భవనం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.కావున నూతన ఆసుపత్రి భవనం లోకి వెంటనే ప్రారంభించి పూర్తి స్థాయిలో రోగులకు వైద్య సేవలు అందించాలని,అన్నిరకాల వైద్య సిబ్బందిని నియమించాలని కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కి మంగళవారం వినతి పత్రం అందజేశారు .ఈకార్య క్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యుడు బట్టు నరసింహారావు, నాయకులు నాయుడు రవికొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలుర వసతి గృహం (బి)లో హెల్త్ క్యాంప్



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ప్రభుత్వ బాలుర వసతి గృహం (బి) ఖమ్మం నందు, స్థానిక మామిళ్లగూడెం మెడికల్ ఆఫీసర్ యన్.కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలనీ, భోజనం చేసేటప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, అదేవిధంగా చేతి గోళ్లు ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలని, వర్షాకాలంలో చిన్న చిన్న అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా ఉండాలని అన్నారు. విద్యార్థుల అనారోగ్య సమస్యలు ఉంటే తెలుసుకొని వారికి మందులు పంపిణీ చేశారు. అత్యవసర ప్రాథమిక చికిత్స కి అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఎస్.దయామణి, వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు నాలుగో తరగతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వైతాళికుడు కాళోజీ

**తెలంగాణ ప్రజల సమస్యలను తనవిగా జీవించిన మహనీయుడు కాళోజీ**

**మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ హరిప్రియ నాయక్**





**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ పార్టీ పట్టణ, మండల ముఖ్యనాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి భారత రాష్ట్రసమితి ఇల్లందు పట్టణ, మండల పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాకవిగా, ఉద్యమకారుడిగా భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ వైతాళికుడు కాళోజీ నారాయణరావు అని అన్నారు. నిరంకుశత్వానికి, అరాచక పాలనకు వ్యతిరేకంగా గళమెత్తి తెలంగాణ ప్రజల్లో చైతన్యం రగిల్చిన మహామనిషి కాళోజీ పలుభాషల్లో రచనలుచేసి ప్రజలహక్కుల కోసం పోరాడారని గుర్తుచేశారు. తెలంగాణ వాడుకభాషలో రచనలను ప్రాచుర్యంలోకి తెచ్చి తెలంగాణ భాష బడిపలుకుల భాషకాదు పలుకుబడుల భాషఅని ఎలుగెత్తి చాటిన గొప్పవ్యక్తి కాళోజీ అని కొనియాడారు. తెలంగాణ సమాజానికి కాళోజీ నారాయణరావు సేవలను గౌరవిస్తూ ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం కాళోజీ జయంతిని సెప్టెంబర్ 9న తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించిందని అది కేసీఆర్ కు తెలంగాణ పట్ల ఉన్న చిత్తశుద్ధి, బాధ్యత అని తెలియజేశారు. కాళోజీ అవార్డును నెలకొల్పి వరంగల్‌లోని వైద్య విశ్వవిద్యాలయానికి కాళోజీ నారాయణరావు పేరుపెట్టడమే కాకుండా, హన్మకొండలో కాళోజీ కళాక్షేత్రం నిర్మాణాన్ని ఆనాటి గులాబీ ప్రభుత్వం తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ హయాంలో చేపట్టడం జరిగిందని గుర్తుచేశారు. కాళోజీ జయంతి సందర్భంగా వారి రచనలను తెలంగాణ యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఆశిస్తూ శ్రీకాళోజీ నారాయణరావుకు ఘననివాళులు అర్పిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా తెలంగాణ ఉద్యమనేత సిలివేరి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, 11వార్డు మాజీ కౌన్సిలర్ జెకె శ్రీను, మండల అధ్యక్షుడు శీలం రమేష్, తెలంగాణ ఉద్యమనాయకులు లకావత్ దేవిలాల్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, 2వార్డు మాజీ వార్డ్ కౌన్సిలర్ కటకం పద్మావతి, పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, ప్రధాన కార్యదర్శి కొక్కుసరిత, మండల మాజీ వైస్ ఎంపీపీ ప్రమోద్, మండల ఉపాధ్యక్షుడు దేరంగుల పోశం, సుభాష్ నగర్ మాజీ సర్పంచ్ వల్లాల మంగమ్మ, మాజీ కోషన్స్ సభ్యులు గాజీ, సోషల్ మీడియా విభాగం యువజన నాయకులు గిన్నారపు రాజేష్, సత్తాలహరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, నీలం రాజశేఖర్, ఎస్కె చాంద్ పాషా, వార రమేష్, ఇంతియాజ్, మూడ్ హనుమాన్ నాయక్, పుందూరి లక్ష్మీనారాయణ, బానోత్ రమేష్, వల్లాల నరసయ్య, బోడ లక్ష్మణ్, బానోతు మోతిలాల్, గుగులోతు రమేష్, పట్టణ నాయకులు పాబోలు కిరణ్, కావేటి రమేష్, బొడ్డుపల్లి సతీష్, సామల రవితేజ, మిర్జాబేగ్, దుంపటి కృష్ణ, బజారు సత్యనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సురవరం' సంస్మరణ సభకు తరలి వెళ్లిన 57వ డివిజన్ పార్టీ శ్రేణులు

**మాజీ కౌన్సిలర్ సాహెరా బేగం ఆధ్వర్యంలో ర్యాలీ**



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) –** సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు పట్టణంలోని గాజులు రాజం బస్తీ 57 వ డివిజన్ నుంచి భారీ ఎత్తున ఆ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్ ఆవరణలో ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్వర్గీయ సూరవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సంస్మరణ సభకు కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 57వ డివిజన్ నుండి మాజీ కౌన్సిలర్ సాహేర బేగం ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సురవరం అమర్ రహే అంటూ నినాదాలు చేసుకుంటూ తరలి వెళ్లారు. సిపిఐ పార్టీ 3టౌన్ ఏరియా కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ మహమ్మద్ యూసుఫ్ నేతృత్వంలో ఆ ప్రాంతంలోని సిపిఐ నాయకులు కార్యకర్తలు కొత్తగూడెం క్లబ్ కు చేరుకొని స్వర్గీయ సురవరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ ప్రాంతంలోని సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి దామెర కుమార్ , ధర్మయ్య, పిల్లి రామస్వామి, దీటి. రాజా శ్రీనివాస్, టి .రాయాలింగు, ఎరువ. శివ కుమార్, సునిల్, దిలీప్, లాలయ్య, సరోజ, ఆర్ పి రాజకుమారి, అనూష, విజయ లక్ష్మి, రమా , సైండ్ల. స్వాతి, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అర్హులైన గిరిజనులకు అందించండి

**ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్**



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ , కేంద్ర ప్రభుత్వం ద్వారా విడుదలయ్యే సంక్షేమ పథకాలు నేరుగా అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు అందించడానికి మండల్ లెవెల్ కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇంటింటికి తిరిగి అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి వారి పేర్లు నమోదు చేయాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. మంగళవారం బూర్గంపాడు మండలంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశం మందిరంలో ఆది కర్మయోగి అభియాన్ పథకం ప్రతిస్పందననాత్మక పాలనా కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయి అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆది కర్మయోగి అభియాన్ పథకం సంబంధించిన కార్యక్రమాలు మండలంలోని నకిరిపేట, ఉప్పుసాక, కృష్ణ సాగర్ గ్రామాలలోని గిరిజనులకు మండల్ లెవెల్ కమిటీ సభ్యులు ముందుగా గిరిజన గ్రామాలకు సందర్శించినప్పుడు గ్రామములో గ్రామ సభ ఏర్పాటుచేసి పథకాలకు సంబంధించిన అన్ని అంశాలను ప్రత్యేకంగా ఒక బోర్డుపై వ్రాయించి, ప్రజలకు ముందుగా వారికి అర్థమయ్యే రీతిలో బోధన, ప్రజలు ఆలోచించేలా ప్రోత్సహించాలని అన్నారు.గిరిజన గ్రామాలలో ప్రకటించిన షెడ్యూలు ప్రకారము తప్పనిసరిగా మండల్ లెవెల్ కమిటీ సభ్యులు కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు గురించి అవగాహన కల్పించి వారు తీసుకునేలా చూడాలని అన్నారు. ఆయా గ్రామంలలో ఒక్కొక్క శాఖకు ఎన్జీవో సాథిలను నియమించుకొని వారి ద్వారా గిరిజన ప్రజలకు అర్థమయ్యేలా వారి భాషలోనే తెలియజేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పథకాల గురించి గ్రామస్తులు చర్చించుకొని పథకాలు లబ్ధి పొందేలా చూడాలని అన్నారు. అర్హులైన గిరిజనులకు పథకాలతో పాటు గ్రామంలోని సమస్యలు తెలుసుకొని ఆయా గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొవాలని అన్నారు.ముఖ్యంగా విద్యా, వైద్యం, అంగన్వాడి సెంటర్లు, గిరిజన సంక్షేమ శాఖ ద్వారా విడుదలయ్యే పథకాలతో పాటు గిరిజన గ్రామాలలో అనేక రకాల వనరులు అందుబాటులో ఉన్నాయని, ఆ వనరులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు వారి దరికి చేరేలా చూడాలని, గ్రామాలలో ఉత్సాహవంతులైన యూత్, పెద్దలకు క్లుప్తంగా తెలియజేస్తే గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ పథకాల గురించే చర్చించుకొని లబ్ధి పొందుతారని, మంచి ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం మండల్ లెవెల్ కమిటీలు బాధ్యతతో ముందుకు తీసుకొని పోయేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆది కర్మయోగి అభియాన్ పథకం మండల నోడల్ అధికారి జమాల్ రెడ్డి, నాగరాజు హెచ్ డబ్ల్యు ఓ, బి. రవి హెచ్ఈవో, ఉషారాణి హెచ్ఎం, రాంబాబు సిసి, జగదాంబ ఐసిడిఎస్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీహరిహరక్షేత్రం దేవాలయానికి సోలార్ పవర్ ప్లాంట్ బహూకరణ

**దేవాలయాభివృద్ధికి ముందుకొచ్చిన ప్రముఖ వ్యాపారవేత్త పొద్దుటూరి నాగేశ్వరరావు**

**అభినందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**





**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** పట్టణపరిధిలోని శ్రీహరిహరక్షేత్రం అయ్యప్పస్వామి దేవాలయ అభివృద్ధికి ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు, ప్రముఖ వ్యాపారవేత్త ప్రొద్దుటూరి నాగేశ్వరరావు ముందుకొచ్చారు. సోమవారం ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన సందర్భంగా రెండులక్షల రూపాయల విలువగల సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారని ఆలయకమిటీ చైర్మన్ గందె సదానందం తెలిపారు. మంగళవారం చేపట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై నాగేశ్వర్రావుతో కలిసి పవర్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి వ్యక్తిగతంగా ముందుకు రావడం సమాజానికి ఆదర్శమన్నారు. తనకున్న దాంట్లో కొంత సమాజానికి సేవ చేయాలని నిరంతరం పరితపించే మనసున్న ఆర్యవైశ్య నాయకుడు పొద్దుటూరి నాగేశ్వర్రావు అని కొనియాడారు. ఇలాంటి దాతృత్వం ఇతరులను కూడా ప్రేరేపించాలని పేర్కొన్నారు. అలాగే దేవాలయ ఆస్తుల పరిరక్షణకు సోలార్ వ్యవస్థ ఎంతగానో తోడ్పడుతుందని ఇంతటి గొప్ప నిర్ణయం తీసుకుని ముందుకువచ్చినందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ డైరెక్టర్లు కండె రమేష్, బొందిలి విజయ, వర్మ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, నాయకులు చిట్టిబాబు, మండల రాము, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్ల శ్రీనివాస్, సుదర్శన్ కోరి, అనుబాబు, పింగళి నరేష్, ఆలయ ఈవో సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**సిఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మి పథకాలు పేదలకు వరం**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని**

**రూ.44.28లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందించిన ఎమ్మెల్యే**



**కొత్తగూడెంఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్) –** పేదవర్గాలకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలని, అందుకోసం పేదలకు, పల్లె ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై, ప్రతిపౌరుడిపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం క్లబ్బులో మంగళవారం జరిగిన సిఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మి–షాదీ ముబారక్ చెక్కుల లబ్ధిదారులకు అందించిన

అనంతరం అయన మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు వరం లాంటిదని, ఫండ్ మంజూరులో భారీ స్థాయిలో కోతవిధించి తక్కువ మొత్తంలో మంజూరి చేయడం సరైంది కాదని, వైద్యం కోసం ఖర్చు చేసిన మొత్తంలో కనీసం 75శాతం బిల్లు ప్రభుత్వం చెల్లించేలా చర్యలు తీసు కోవాలన్నారు. పిల్లలకు పెళ్లిల్లు చేయలేని పేదలకు కల్యాణ లక్ష్మి–షాదీ ముబారక్ పథకం భరోసాగా నిలుస్తుందని, ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా తులం బంగారం పథకాన్ని సత్వరమే అమ్మలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత దరఖాస్తు చేసుకున్నవారందరికి అందించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు దీటి లక్ష్మీపతి, దారా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 10 , సెప్టెంబర్, 2025

## విద్యార్థుల మధ్యాహ్న భోజనం పథకానికి ప్రభుత్వం నిధులు పెంచాలి

### నాణ్యత మైన భోజనం అందించాలి

### ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు సైకిళ్లు అందజేయాలి..

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ డిమాండ్...



**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచి విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలు ను పాఠశాల విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన పథకానికి నిధులు కేటాయించి విద్యార్థులకు నాణ్యత గల భోజనాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న వివిధ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో పలు సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్న రాష్ట్రంలో కీలకమైన శాఖ విద్యాశాఖకు నేటికీ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో విద్యారంగం సమస్యలు అధికమవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికిఒదిలేసిందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించి ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు వంట బిల్డింగులు, గ్యాస్ సిలిండర్లలను, ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాము శ్రీకాంత్ హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 63 కిలోల గంజాయి, బొలెరో వాహనం స్వాధీనం చేసుకున్న పోలీసులు

### అక్రమంగా గంజాయి తరలిస్తున్న 5గురిపై కేసు నమోదు

### గంజాయి,మత్తుపదార్థాలను తరలిస్తే కఠిన చర్యలు:సీఐ శ్రీలక్ష్మి



**జూలూరు పాడు, సూర్య(మేజర్ న్యూస్ )** అక్రమంగా గంజాయిని తరలిస్తున్న 5 గురిని జూలూరుపాడు పోలీసులు అదుపులో తీసుకున్నారు. ప్రభుత్వ నిషేధిత గంజాయిని అక్రమంగా తరలిస్తున్న వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసారు.జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ దొబ్బల శ్రీలక్ష్మి వివరాలను వెల్లడించారు.అశ్వాపురం మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన కొండా తేజ్ కుమార్,ఆంధ్రప్రదేశ్ రాజమండ్రి కి చెందిన యార్ల భాస్కర్ రాజు అనె వ్యక్తులు ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఒరిస్సా రాష్ట్రంలోని బరంపురం నుంచి భద్రాచలం మీదుగా పూణే తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో జూలూరుపాడు ఎస్సై బాధావత్ రవి మాచిన పేట గ్రామం వద్ద అదుపులోకి తీసుకున్నారని తెలిపారు.వారు ప్రయాణిస్తున్న బొలెరో వాహనం తనిఖీ చేయగా వాహనంలో ప్రభుత్వ నిషేధిత గంజాయి 63 కేజీలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారని సీఐ వెల్లడించారు.వారిని విచారించగా గంజాయి ని పూణే తరలిస్తున్నట్లు చెప్పారని,వారితో పాటు మరో ముగ్గురు వ్యక్తులు ఉన్నారని,అక్రమంగా గంజాయి తరలిస్తున్న 5 గురిపై కేసు నమోదు చేసామని సీఐ శ్రీలక్ష్మి తెలిపారు.ప్రభుత్వ నిషేధిత గంజాయిని అక్రమంగా తరలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని,శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై బాదావత్ రవి,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి,కానిస్టేబుల్స్ వెంకట్,కృష్ణ,కోటి,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాకవి కాళోజీ సేవలు చిరస్మరణీయం

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన



**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్) –** ప్రజా కవి కాళోజి సేవలు చిరస్మరణీయం అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన అన్నారు.ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ తో కలసి కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తెలంగాణ సాహిత్యం, సంస్కృతి, భాషలకు చిరస్థాయి గుర్తింపును తెచ్చిపెట్టారని తెలిపారు. ఆయన కేవలం కవి మాత్రమే కాకుండా సామాజిక ఉద్యమకారుడు, ప్రజా చైతన్యవేత్తగా తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని వివరించారు. తెలంగాణ మాండలిక భాషలో సామాజిక సమస్యలను ప్రతిబింబిస్తూ సాధారణ ప్రజల హృదయాలను తాకిన రచనలు ఆయనవి కావడంతోనే "ప్రజాకవి" అనే బిరుదును అందుకున్నారని చెప్పారు. ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదుతో సత్కరించడం గర్వకారణమని తెలిపారు.కాళోజీ జయంతి ని తెలంగాణ భాషా దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం ఆయనకు ఇవ్వబడిన అత్యున్నత గౌరవమని పేర్కొన్నారు. భాషా వారసత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి కాళోజీ చూపిన దారిలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, ఓ ఎస్ డి వెంకటరమణ,ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆది కర్మయోగి అభియాన్ సభ్యులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభం






**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** ఆది కర్మయోగి అభియాన్ సభ్యులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి మాట్లాడుతూ, "గిరిజనుల సాంప్రదాయాలు, సాంస్కృతిక విలువలు, ప్రత్యేక అవసరాలను గుర్తించి విజన్ బిల్డింగ్ రూపొందించాలి. గిరిజన నాయకులు, కమ్యూనిటీ ప్రతినిధుల భాగస్వామ్యంతో గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి" అని సూచించారు.పాల్వంచ మండలంలోని ఉల్వనూరు, చంద్రాలగూడెం, కారేగట్టు, పాయకారి యానంబైలు, సూరారం, తోగ్గూడెం, రంగాపురం గ్రామ పంచాయతీలు కేంద్ర ప్రభుత్వం ఆదికర్మయోగి అభియాన్ కింద ఎంపికయ్యాయి. ఈ గ్రామాల్లో స్కూలు టీచర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, ఏఎన్ఎంలు, గ్రామ సమాఖ్య సభ్యులు, అంగన్వాడీ కార్యకర్తలు, పీసా మొబలైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, ఏపీఓ పోరండ్ల రంగా, ఏపిఎం మీరాభి, శిక్షణ కార్యక్రమం టీం లీడర్ హెచ్ ఎం ప్రకాష్ రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి లత, హెచ్‌డబ్ల్యూ.ఓ పవన్ కుమార్, సి.సి. శ్రీను, హెల్త్ సూపర్వైజర్లు, వివిధ పాఠశాలల హెచ్ ఎంలు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ కార్యాలయంలో కాళోజి జయంతి వేడుకలు





**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –** నవ సమాజ నిర్మాణానికి కవిగా తెలంగాణ ప్రజలకు భాష యాషను రాబోయే తరానికి అంకితం చేస్తూ తన కలం ద్వారా ప్రజాకవిగా పేరుగాంచిన మహోన్నత వ్యక్తి కాళోజి నారాయణరావు అని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. మంగళవారం ఐటిడిఏ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అధికారిక పనులపై వెళ్లినందున ప్రజాకవి కాలోజి నారాయణరావు 112వ జయంతిని పురస్కరించుకొని యూనిట్ అధికారులు, సిబ్బంది సమక్షంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ జీవిత చలనశీలి, పుట్టుక చావులే కాకుండా బతుకంతా తెలంగాణ కొరకు పాటుపడిన మహనీయుడు కాళోజీ నారాయణరావు అని, నిజాం ధమననీతికి నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా అతను తన కలమును ఎత్తాడని, అతను స్వాతంత్ర సమరయోధుడన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు అని, తెలంగాణ తొలి పొద్దు కాళోజీ అని, అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు సంతృప్తి అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి అని, అన్యాయాన్ని ఎదిరించిన వాడే నాకు ఆరాధ్యుడు అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాలోజి నారాయణరావు అని అన్నారు. ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా బతకాలని చాటిన మానవతావాది ఆయనని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు తన వంతు కృషి చేశారని అన్నారు. ఇలాంటి గొప్ప వ్యక్తుల ఆశయాల సాధనకు గిరిజనుల సంక్షేమం కొరకు పనిచేస్తున్న మనం ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు కంకణ బద్దులు అయ్యి గిరిజనులకు మరింత సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణమ్మ, ఏవో సున్నం రాంబాబు, ఏడిఎంహెచ్ఓ సైదులు, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ, ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ,అక్షరాస్యత పైఅవగాహన సదస్సు





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండలంలోని లచ్చగూడెం గ్రామంలో టేకులపల్లి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రీజనల్ మేనేజర్ ఎం. సత్యనారాయణ, డిజిఎం గన్షామ్ సోలంకి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన, ప్రధానమంత్రి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన తదితర అంశాలపై గ్రామస్తులకు వివరించారు. ఇన్సూరెన్సుల వలన యాక్సిడెంట్లు కాని, సాధారణ మరణాలుసంభవించినప్పుడు, కుటుంబానికి ఆసరా ఉంటాయన్నారు. అకౌంట్ లేనివారికి, ఉచిత ఎకౌంట్లు తీయబడునని తెలిపారు. సైబర్ నేరాలపై, అవగాహన ఓటిపి కాని, ఇతర వివరాలు కాని, అపరిచిత వ్యక్తులకు తెలియ పరచకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి బ్యాంక్ మేనేజర్ ముఖేష్ కుమార్ ,ఎల్ డి ఎం రామిరెడ్డి, బ్యాంకు ఎఫ్ ఐ .మేనేజర్ భాను పద్మశ్రీ, ముఖేష్ కుమార్ ,పే పాయింట్ మేనేజర్ బి కిషోర్, ఎఫ్ ఓ ఎస్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పరిశుద్ధ మరియమ్మ జన్మదిన వేడుకలు





**అల్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రతి ఏడాది సెప్టెంబర్ 9న పరిశుద్ధ మరియమ్మ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా సోమవారం నిర్వహించుకోవడం జరిగిందని అర్పియం పునీత పౌల్, పేతురు దేవాలయ విచారణ గురువు తీరు హృదయ సభ గురువులు సిద్దెల జేసుప్రసాద్, ఉపగురువు వరుణ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 9న సర్వ మానవాళికి పవిత్రురాలైన పరిశుద్ధ మరియమ్మ, లోకరక్షకుడైన ఏసుప్రభుకు పవిత్ర జన్మనిచ్చిన తల్లి పరిశుద్ధ మరియమ్మ, మధ్యస్థ ప్రార్ధన సహాయంతో భక్తుల కోరికలను నెరవేర్చి చిన్నారి పిల్లలకు దర్శనమిచ్చి పలు పట్టణ ప్రాంతాల్లో వెలసిన ఆరోగ్యమాత, వేలంగిని మాతగా కొనియాడడం క్రైస్తవ భక్తుల విశ్వాస ఘట్టమన్నారు. ప్రతిఏటా మే,అక్టోబర్ మాసంలో పూజిత మరియమ్మ జపమాల మాసంగా, శ్రీ సభ నియమించిన జపమాల కార్యక్రమాలను సైతం ప్రపంచవ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, విచారణలోని, క్రైస్తవభక్తులు, విశ్వాసులు, కుటుంబాల సమేతంగా ప్రత్యేక పరిశుద్ధ మరియమాత జపమాల, పూజిత మాసంగా, నిష్కలంక పరిశుద్ధ మరియమ్మ జపమాలను జరిపించడం ఆనవాయితీ వస్తుందన్నారు. పరిశుద్ధ మరియమ్మ పలు ప్రాంతంలోని అనేకమంది చిన్నపిల్లలకు దర్శనమిచ్చి, గ్రామాల ప్రజల స్థితిగతులను, అద్భుతాలను, స్వస్థతలను కేవలం 53 పూసల జపమాలతో అద్భుతాకు చేసి, ఆరోగ్యమాతగా ఇహపర లోకంలో వెలిసిన పరిశుద్ధ మరియమ్మ మాత్రమే అని కొనియాడారు. చిన్నారి పిల్లలకు, భక్తులకు దర్శనాలను చూపిన విధానాలను క్రైస్తవభక్తులు, నాటినుండి నేటివరకు, అర్పిఎం క్రైస్తవ భక్తులు, సెప్టెంబర్ మే,అక్టోబర్ మాసంలో పరిశుద్ధ మరియమ్మకు ప్రత్యేకించి సమర్పించిన మాసంగా పరిగణిస్తూ జపమాలను జపించడం జరుగుతుందని గుర్తు చేశారు. పలు దేశాలలో అనుగ్రహిత ప్రభువుతల్లి, మహిళలందరిలో ఆశీర్వదించిన మరియా జాకీమన్నమ్మల గారాల. పట్టి, వరపుత్రుని మోసిన బంగారుతల్లి, పరిశుద్ధ మాతగా కొనియాడతారని తెలిపారు.కానాపల్లిలో కుమారుడు ప్రభువుకు తోడ్పడిన మరియమాత, ఆరోగ్యమాత ప్రార్ధనలతో సర్వలోకమానవాళి ధన్యతను పొందినదని ఉపోద్ఘాటించారు. ఇహపరముల మధ్యవర్తిగా నిలిచి, పేద, సాధలకు కల్పవృక్షమైన మాతవై, మోక్షమార్గానికి దరిచేర్చే ధన్యురాలు పరిశుద్ధ, మరియమ్మని కొనియాడారు. పాతిమాపురి గుహలో యాదవులకు గొల్లలకు దర్శనమిచ్చి రష్యాలోని రక్తమొలుకుచు, అనేక యుద్ధాలు, మారణహోమాలు జరిగే క్రమంలో చిన్నారి పిల్లలకు, భక్తులకు పరిశుద్ధ మరియమ్మ దర్శనంపై జపమాలను జపించాలని, ఆ53పూసల జపమాల ద్వారానే రష్యాలో ఎన్నో అద్భుతాలు జరిగాయని, యుద్ధాలన్ని పూర్తిగా నిలిచాయని గుర్తు చేశారు. వెలంకనిలో ఆరోగ్యమాతకు, ఫ్రాన్స్ నగరిలో లూర్దుమాతగా, గుణదల, నిర్మలగిరి, వేలంగిని మాతగా, కరుణగిరిమాతగా, అనేక ప్రాంతాల్లో సౌజన్యమూర్తిగా, ఇలవేల్పులతల్లి శాంతితో ప్రజల హృదయంలో పరిశుద్ధ జపమాలతో ఓదార్చారని, వినయశీల దన్యరాలు, సుగుణరాలు, సౌందర్యవతిగా, తరతరాలకు ధన్యురాలుగా, సంతోషించిన మరియమాత, ప్రపంచజనుల రాణివి, అనాథజ్యోతివి, నవకోటి జనులకు, వెలసిన మాతవు, సుందరమైన మోక్షగ్రాన్ని, సౌందర్యమాతవు, జాకీమన్నమ్మల జనయిత్రివైనా పరిశుద్ధ మాతను, ఆచార ప్రకారంగా 2 నెలలపాటు క్రైస్తవభక్తులు, 53 పూసల జపమాలతో జపించడం క్రైస్తవుల విశ్వాసనీయతకు నిలువెత్తు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఎస్ సిస్టర్ విమల కాన్వెంట్ సుపీరియర్ ప్రశాంత, దామరిస్, ప్రిన్సిపాల్ మహిత, జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, కిరణ్, సంఘ పెద్దలు నాగేశ్వర్ రావు మరియదళం సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్జీవో కార్యాలయం నందు కాలోజి జయంతి వేడుకలు



**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) :** భద్రాచలం టిఎన్జీవో కార్యాలయం నందు కాలోజీ నారాయణ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా కాలోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టీఎన్జీవో భద్రాచలం డివిజన్ అధ్యక్షులు డెక్క నరసింహారావు, సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణ మాట్లాడారు. ఒక భారతీయ కవి, స్వాతంత్ర్య సమరయోధుడు, మహోన్నత వ్యక్తి కాళోజీ నారాయణరావు అని వారు కొనియాడారు. భారత ప్రభుత్వం 1992లో ఆయనకు పద్మవిభూషణ్ అవార్డు ద్వారా సత్కరించిందని, తెలంగాణ ప్రభుత్వం కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించిడం ద్వారా ప్రజలు తెలంగాణ భాష దినోత్సవం జరుపుకోవటం సంతోషించదగ్గ అంశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల ఫలితంగానే తెలంగాణకు నేడు దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని అటువంటి మహోన్నత వ్యక్తుల్లో కాళోజీ నారాయణరావు అగ్ర గన్యలని, వారు తెలంగాణకు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు అంజిబాబు పాషా హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి ఆశయాలు సాధిస్తాం- రేపాకుల శ్రీనివాస్

### లచ్చగూడెం గ్రామంలో ఘనంగా ప్రథమ వర్ధంతి సభ




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** సిపిఎం మాజీ జాతీయ కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాల సాధనకు ఉద్యమిద్దామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల .శ్రీనివాస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం లచ్చగూడెం గ్రామంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ ,ఈసం. నర్సింహారావు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ, గ్రామాన ఏచూరి వర్ధంతి సభలు జరుపుతున్నామన్నారు. భారతదేశంలో కష్టజీవుల రాజ్యం రావాలని ,పోరాడిన గొప్ప పోరాట యోధుడని కొనియాడారు. పార్లమెంటులో అత్యుత్తమ పార్లమెంటేరియన్ గా, పేరుపొందిన ప్రజా నాయకుడని అన్నారు.గొప్ప మార్క్సిస్టు మేధావిని దేశం కోల్పోయిందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో పేదరికం, నిరుద్యోగం తీవ్రంగా పెరిగిందన్నారు. ప్రజలపై ధరలు పెంచి భారాలు మోపుతుందన్నారు. ప్రజలందరిని పోరాటాల వైపు నడిపించడమే ఏచూరికిచ్చే ఘన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం నర్సింహారావు, మండల కమిటీ సభ్యులు కడుదుల వీరన్న,పూనెం స్వామి, చంద్రశేఖర్, దొడ్డ సంపత్ కుమార్, దొడ్డ సావిత్రి, కోటేశ్వరరావు,కుంజ రమేష్, భారతమ్మ,చుక్కమ్మ, పాల్గొన్నారు.

# మండల స్థాయి బోధన, అభ్యసన, సామాగ్రి మేళా

**టిఎల్ఎం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**కాళోజి నారాయణరావు,సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాలకు నివాళి**

**మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం,మెమంటో అందించిన ఎమ్మెల్యే**

**కాళోజి సేవలను కొనియాడిన రాందాస్ నాయక్**



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మంగళవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టీచింగ్,లెర్నింగ్,మెథడ్(టిఎల్ఎం) కార్యక్రమానికి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ సాంస్కృతిక ఆధ్యుడు ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కాళోజీ,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాల వద్ద ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్ మాట్లాడుతూ విద్యార్థులకు సులభతరమైన విద్యను బోధించేందుకు టిఎల్ఎం కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఈ పద్ధతి ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను అందించవచ్చని ఎంఈఓ పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఉపాధ్యాయుల ఉద్యోగ బాధ్యత అత్యంత కీలకమైనదని,చిన్న స్థాయి ఉద్యోగి నుండి దేశానికి దిశానిర్దేశం చేసే రాష్ట్రపతి వరకు ఉన్న వ్యక్తులు సైతం ఒకనాటి విద్యార్థులేనని అన్నారు.వారిని విద్యార్థి దశలోనే విద్యను,మంచి బుద్ధులను నేర్పేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు.అంతటి ఉపాధ్యాయ సేవలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.తెలంగాణా ప్రాంత తొలితరం ప్రజాకవి కాళోజి నారాయణరావు111 జయంతి సందర్భంగా ఆయన సేవలను ఎమ్మెల్యే గుర్తుచేసారు.కాళోజి స్వతంత్రోద్యమ పోరాటంలో జైలు జీవితం గడిపారని,తన రచనల ద్వారా తెలంగాణ సమాజాన్ని జాగృతపరిచారని పేర్కొన్నారు.కాళోజి నారాయణరావు నిబద్ధతకు మారుపేరని, పద్మశ్రీ అందుకున్న తొలితరం ప్రజా కవిగా గుర్తింపు పొందాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తెలిపారు. అనంతరం కార్యక్రమంలో మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 42 మంది ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ టి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య, మీరా సాహెబ్, సంజీవరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీపీ లాలు నాయక్, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, ఓబిసి జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు,తెలంగాణ ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, చావా వెంకట రామారావు, రామిశెట్టి రాంబాబు, పాపిన్ని జనార్దన్,చౌడం నరసింహారావు, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే కోరంను జగమాలతో సత్కరించిన ఎండి ఇబ్రహీం



**ఇల్లందు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య జన్మదిన సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి ఇబ్రహీం గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇబ్రహీం మాట్లాడుతూ కోరం కనకయ్య రానున్న కాలంలో ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు.ఇందిరమ్మ రాజ్యంలో పేద ,బడుగు, బలహీన వర్గాలకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని, ఆ దశలోనే ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు.

# ఘనంగా కాళోజి 111వ జయంతి వేడుకలు




**భద్రాచలం ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)-** భద్రాచలం డిగ్రీ కళాశాలలో కాళోజి 11వ జయంతి వేడుకలు ఘన%శీ% గా నిర్వహించారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కాలేజీ ప్రిన్సిపాల్ జాన్ విల్టన్ మాట్లాడారు.. కాలోజీ నారాయణ చూపిన బాటలే సమ సమాజా నిర్మాణానికి మార్గమని అన్నారు.పుట్టుక నీది...చావు నీది... బతకంతా దేశానికి కాలేజీ నినాదము స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. ప్రజా కవి కాళోజి తన కవిత్వం , రచనల ద్వారా ప్రజలలో చైతన్యం నింపిన మహనీయుడని ఆయన కొనియాడారు. తెలంగాణ భాష దినోత్సవం జరుపుకోవడం రాష్ట్రానికి ఎంతో గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. తెలుగు భాష అభివృద్ధి తెలంగాణ ఉద్యమం ప్రజల అవసరాల కోసం కాలోజి నిరంతరం కృషి చేశారని ఆయన గుర్తు చేశారు.కాళోజి జీవితము తెలుగు సాహిత్యానికి ప్రజాసంక్షేమానికి అంకితం చేశారని వివక్ష న్యాయాలపై దిక్కార స్వరం వినిపించిన కవి అన్నారు.. నేటి సమాజంలో ఆయన ఆశయాలకు అనుగుణంగా యువత నడుచుకోవాలని సూచించారు.మంగళవారం జరిగిన కార్యక్రమం సాహితీ సాంస్కృతిక విభాగ అధిపతి డాక్టర్ కపిలభారతి అధ్యక్షతన నిర్వహించారు.కాళోజీ ఒక వ్యక్తి కాదు ఒక శక్తి అని అక్షరాన్ని ఆయుధంగా ప్రయోగించిన అసలు సిసలైన తెలంగాణ కవి కాలోజీ అన్నారు. తండ్రి మహారాష్ట్రానికి చెందగా తల్లి కన్నడ ప్రాంతం చెందినవారు కానీ తాను మాత్రం అచ్చ తెలంగాణ వ్యక్తిగా తెలంగాణ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొనడమే కాక ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ కాళోజి ప్రత్యక్షమై జనంలో తానుగా తానే జనంగా జీవించి ప్రజాకవిగా పేరుపొందారని తెలియజేశారు.నండూరి రాంబాబు తెలుగు అధ్యాపకులైన సుబ్బరాజు మాట్లాడుతూ,కాళోజి స్వేచ్ఛతో కూడిన బాధ్యతాయుతమైన జీవితానికి నిదర్శనమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువత సామాజిక బాధ్యత అనే అంశంపై నిర్వహించిన వక్తృత్వ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.

# ఎలక్ట్రో హెర్బల్ ఇటలీ వైద్య శాల సీజ్

## వెల్లడించిన అదనపు వైద్యాధికారి డాక్టర్ సైదులు..



**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-** పట్టణపరిధి లో ఎటువంటి అనుమతులు లేకుండా నడిపిస్తున్న జీవధార ఎలక్ట్రో హెర్బల్ హాస్పిటల్ ను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఆదేశాల మేరకు సీజ్ చేయడం జరిగిందని అదనపు వైద్యాధికారి డాక్టర్ సైదులు తెలిపారు. మంగళవారం భద్రాచలం నుండి కూనవరం రోడ్డులోని శుభం ఫంక్షన్ హాల్స్ సందులో జీవధార ఎలక్ట్రో హెర్బల్ ఇటలీ వైద్య విధానంతో వైద్యం చేస్తున్న ప్రైవేట్ క్లినిక్ ఎటువంటి అనుమతులు లేకుండా నడుపుతున్నారని భద్రాచలం పట్టణ ప్రజలు కొందరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకురాగా ఆయన అదనపు వైద్యాధికారి సైదులు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ చైతన్యను ఆస్పత్రి సందర్శించి తగిన వివరాలు సేకరించాలని మౌఖికంగా ఆదేశించగా, మంగళవారం నాడు కూనవరం రోడ్డులోని శుభం ఫంక్షన్ హాల్ సందులో నడపబడుతున్న జీవధార ఎలక్ట్రో హెర్బల్ ప్రైవేట్ క్లినిక్ ను డాక్టర్ గురు రామకృష్ణ అనే వ్యక్తి ఐదు సంవత్సరాల నుండి ఎటువంటి పర్మిషన్ లేకుండ నడుపుతున్నాడని తెలిసిందని, వెంటనే ఆసుపత్రిలోని పూర్తి రికార్డులను తనకి చేయగా విషయం బహిర్గతమైనదని అన్నారు. ఎటువంటి పరిమిషన్ లేకుండా నడుపుతున్న జీవధార ఎలక్ట్రో హెర్బల్ హాస్పిటల్ ను వెంటనే సీజ్ చేయడం జరిగిందని మీడియాకు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆయుష్ వైద్యాధికారి, పాయం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యం సమకూరాలంటే యోగా ఏ ముఖ్య సాధన

## భద్రాచలం యోగ ఆరోగ్య మిషన్ యోగ గురువు నరేష్



**భద్రాచలంఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-** వయసుతో సంబంధం లేకుండా అందరూ సంపూర్ణ ఆరోగ్యం పొందాలంటే యోగాసనాలు, మెడిటేషన్ ద్వారానే సాధ్యమవుతుందని భద్రాచలం యోగ ఆరోగ్యం మిషన్ యోగా గురువు నరేష్ గురూజీ తెలిపారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలంలోని కమ్మ సత్రం ఆడిటోరియంలో ఆగస్టు 11 తేదీ నుండి సెప్టెంబర్ 9 తేదీ వరకు పెద్ద ఎత్తున యోగా శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో భద్రాచలం చెందిన ప్రముఖులు ఉద్యోగస్తులు వ్యాపారస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముగింపు సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నరేష్ గురూజీ మాట్లాడుతూ యోగా ద్వారా పలు సమస్యలను పరిష్కరించుకోవడమే కాకుండా మానసిక ప్రశాంతత పొందుతారని తెలిపారు. యోగాకు వయసుతో సంబంధం లేదని అందరూ పాల్గొని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారు కావాలని కోరారు. యోగా చేసేవారి కోసం కమ్మ సత్రం చైర్మన్ అడుసుమిల్లి జగదీష్, సభ్యులు బి. రామారావు,ఎం. వీరయ్య , చావా లక్ష్మీనారాయణ పి. సత్యనారాయణలు ఎంతో ఉదారతతో ఆశ్రయం కల్పించడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు.అనంతరం కమ్మ సత్రం నాయకులు పి సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, వీరయ్య తో పాటు పలువురు యోగా అభ్యాసకులు పాల్గొని యోగా ద్వారా తాము పొందిన అనుభూతిని వివరించారు.అనంతరం కమ్మ సత్రం చైర్మన్ అడుసు మిల్లు జగదీష్ ను, యోగా గురువు నరేష్ గురూజీని, యోగా నిర్వహకులు రాజా కే వెంకటేశ్వరరావు ( కె వి )లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

# తెలంగాణ ప్రాంత అస్తిత్వ, భాష పోరాటమే కాళోజీ జీవితం"

## మాతృభాషా దినోత్సవం కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య



**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) -** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి శేఖర్ ఆధ్వర్యంలో కాళోజి నారాయణ రావు జన్మ దిన సందర్భంను పురస్కరించుకొని కాలోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వై చిన్నప్పయ్య మాట్లాడుతూ తెలంగాణా గడ్డ గర్వకారణం, ప్రజాకవి, ప్రజావైద్యుడు, ఉద్యమ స్ఫూర్తి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని మనం మాతృభాషా దినోత్సవాన్ని జరుపుకోవడం మనందరికీ గర్వకారణమని,కాళోజీ జీవితం భాషా అస్తిత్వ పోరాటంతో మిళితమై ఉందనీ తెలిపారు. భాష అంటే కేవలం సంభాషణ సాధనం కాదుబీ అది ఒక జాతి ఆత్మగౌరవమని, ఆత్మీయత, ఐక్యతకు ప్రతీక అని, నిజాం పాలనలో దౌర్జన్యాలను ఎదుర్కొంటూ, ప్రజల వేదనలకు అక్షరరూపం ఇచ్చినవారు కాళోజీ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతం నిరంతరం అన్యాయం ఎదుర్కొన్నప్పుడు, అన్యాయాలపై దిక్కరాస్వరం ఎలుగెత్తిన మొదటి స్వరం ఆయనది. ఆయన కవిత్వం, ప్రజా గుండెల ధ్వనిని ప్రతిబింబించిన గీతం, ఉద్యమాలకు ఇంధనంగా మారిన అగ్ని జ్వాల అని కాళోజీ మాటల్లో ఉద్యమ స్ఫూర్తి గమనించినట్లయితే" నా గొడవ నాకొద్దీ, భాషకు గౌరవం కావాలంటే పోరాటం తప్పదు"అనే ఈ ఒక్క వాక్యం ఆయన ఆలోచనలను, ఆయన పోరాట తత్వాన్ని స్పష్టంగా తెలియజేస్తుందని అన్నారు. తెలంగాణా ఆత్మగౌరవానికి కాళోజీ ఆదర్శం అని,భాష, సంస్కృతి, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడంలో కాళోజీ కృషి అమోఘం. ఆయన గాత్రం నిరంతరం సామాన్యుల పక్షాన నిలిచింది. తెలంగాణా ఉద్యమాల శిఖరం మీద ఆయన స్ఫూర్తి ఎప్పటికీ వెలుగొందుతుందని, ప్రిన్సిపాల్ఈ సందర్భంగా విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులు తమ మాతృభాష పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవాలి. కాళోజీ తత్త్వం మనకు చూపిన దారి భాషను కాపాడటం అనేది కేవలం సాంస్కృతిక కర్తవ్యం మాత్రమే కాదుబీ సమాజంలో సమానత్వం, న్యాయం, ఆత్మగౌరవం నిలబెట్టే పోరాటం కూడా. కావున ప్రతి విద్యార్థి ఆయన స్ఫూర్తిని అవలంబించి సమాజానికి మార్గదర్శకులుగా మారాలి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి ప్రభాకర్ రావు, డాక్టర్ బి శ్రీదేవి, డాక్టర్ రాకేష్ శ్రీరామ, డాక్టర్ ఎం వెంకటేశ్వర్ రావు ,డాక్టర్ జి శేఖర్, టి రాజు, బి సరిత, టి సురేందర్, ఎస్ ఈశ్వర్, బి కరుణాకర్, డి వెంకటేశ్వర్లు,టి శ్రీకాంత్, వై సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మాతృభాషను మరవద్దు







**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** మాతృభాషను మరిస్తే కన్నతల్లిని మరిచినట్టేనని గురుదేవ్ విద్యాలయం ప్రిన్సిపల్ హెచ్ జి వి ప్రసాద్ అన్నారు. మంగళవారం చర్ల మండల కేంద్రంలోని గురుదేవ్ విద్యాలయంలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవి కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ హెచ్‌జివి ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు భాష అమ్మ చేతి ముద్దలా కమ్మగా ఉంటుందని, తెలంగాణ యాస ఆత్మీయులందరినీ గుర్తు చేస్తుందన్నారు. తెలుగు భాషకు వన్నె తెచ్చిన కాళోజి నారాయణరావు చిరస్మరణీయుడని కొనియాడారు. పరభాష ఓరవడిలో మాతృభాషను మరవద్దని విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. తదుపరి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థినీ విద్యార్థులు తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలిపేలా పాటలు, ప్రసంగాలతో ఆహుతులను అబ్బురపరిచారు. తెలంగాణా కీర్తిని నలుదిక్కుల వ్యాపింప చేయడానికి కృషిచేసిన కాళోజి నారాయణరావు గురించి తొమ్మిదవ తరగతి విద్యార్థి ఎస్.కె మన్సూర్ ప్రసంగించారు. రెండవ తరగతి విద్యార్థినిలు అభి హైందవి, తనుశ్రీ భవ్య శ్రీ హేత్విక లు అచ్చులు, ఒత్తులు ఎక్కడ వాడాలో తెలిపే గేయాన్ని అద్భుతంగా పాడారు. మూడవ తరగతి విద్యార్థిని బి యోగితా శ్రీ కమ్మని కథను వినిపించి అందరినీ అలరించారు. నాలుగో తరగతి విద్యార్థులు శతక ప్రక్రియలో భాగంగా వేమన, సుమతి శతకంలోని పద్యాలను అనర్గళంగా పాడారు. 6వ తరగతి విద్యార్థులు నాటక ప్రక్రియ, ఏడవ తరగతి విద్యార్థులు ఆత్మకథా ప్రక్రియ 9వ తరగతి విద్యార్థులు ఇంటర్వ్యూ ప్రక్రియను ప్రదర్శించగా పదవ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన అష్టావధాన ప్రక్రియ అందరినీ ఆకట్టుకుంది.చక్కటి కార్యక్రమాన్ని రూపొందించి పిల్లలకు తర్ఫీదునిచ్చిన తెలుగు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం అకాడమిక్ కోఆర్డినేటర్ ఎం వి సుబ్రహ్మణ్యం, జి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి-షాదిముబారక్ పథకం భరోసా





### ఆర్థికపరమైన పథకాలను మరింత మెరుగుపర్చాలి

### లబ్ధిదారుల ఎంపికలో అవినీతికి తావివ్వొద్దు

### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని

### 96మంది లబ్దిదారులకు రూ.96.11,136 విలువచేసే చెక్కులు పంపిణి

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** పేదవర్గాలకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని లబ్దిపొందాలని, అందుకోసం పేదలకు, పల్లె ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై, ప్రతిపౌరుడిపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల లబ్దిదారులకు అందించిన అనంతరం అయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ే ఎ ద ల క ం వరంలాంటిదని, పిల్లలకు పెళ్లిల్లు చేయలేని పేదలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం భరోసాగా నిలుస్తుందని, ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా తులం బంగారం పథకాన్ని సత్వరమే అమ్మలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత దరఖాస్తు చేసుకున్నవారందరికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దారా ప్రసాద్ ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు కనగాల అనంతరాములు, సీపీఐ నాయకులు నారాటి ప్రసాద్, అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, శనగారపు శ్రీనివాసరావు, నిమ్మల రాంబాబు, డి చెన్నయ్య, వల్లపు యాకయ్య, బానోత్ విజయ్, రమేష్, లావుడ్య చందులాల్, కరీం, ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు కొండ వెంకన్న, దుర్గమహేష్, వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ గుడి కనకదుర్గ భక్త సమాజం మాజీ చైర్మన్ బొలిశెట్టి లింగయ్య మృతి

### సంతాపం తెలిపిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని జగన్నాథపురం గ్రామంలోని పేరొందిన పెద్దమ్మ గుడి కనకదుర్గ భక్త సమాజం మాజీ చైర్మన్ బొలిశెట్టి లింగయ్య అనారోగ్య కారణంగా హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో సోమవారం రాత్రి మరణించారు. మంగళవారం కేశవాపురం గ్రామంలోని లింగయ్య స్వగృహం లో ఆయన భౌతిక కాయాన్ని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎం ఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు నివాళిలర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రఘాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని పెద్దమ్మతల్లిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బరపటి వాసుదేవరావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కే ఆచార్యులు, గంధం నరసింహారావు, ముగితే ముసలయ్య, గంధం సతీష్, తారా చంద్, కట్టా శ్రావణ్ కుమార్, మన్నే శ్రావణ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపికి వ్యతిరేకంగా ఇండియా కూటమి ఏర్పాటులో సీతారాం ఏచూరి కీలకపాత్ర

### సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి...



**భద్రాచలంఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాచల పట్టణంలోని 13వ వార్డు ఏఎంసి కాలనీలో సీతారాం ఏచూరి మొదటి వర్ధంతి సభ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ, బిజెపి పార్టీ ని అధికారం నుండి దూరం చేయటం కోసం ఇండియా కూటమి ఏర్పాటు లో కీలకమైన పాత్ర పోషించినటువంటి సీతారాం ఏచూరి అకాల మరణం చెందటం చాలా బాధాకరమన్నారు. ప్రజలందరూ లౌకిక తత్వంతో ,కులాలకు ,మతాలకు అతీతంగా, అందరూ, ఐక్యంగా జీవిస్తున్నటువంటి కాలంలో మతోన్మాద బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం వలన మరలా కులాలు, మతాలు విభజన పేరుతో అనేకమంది అనగారినా వర్గాలపై దాడులు నేపథ్యంలో సీతారాం ఏచూరి తీవ్రంగా ఖండించే వారిలో మొదటి వరుసలో ఉన్నారని, ఇటువంటి సమయంలో ఆయన మన మధ్య లేకపోవడం చాలా బాధాకర మనీ, ఆయన ఆశయ సాధన కోసమేమనందరం అంకితభావంతో రాబోయే కాలంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు యూ, జ్యోతి ,శాఖ కార్యదర్శి, సీత,సభ్యులు అల్లాడి సత్యవతి ,రమ, గుండెలక్ష్మి కళావతి, శ్రీను, కృష్ణ, సుబ్బలక్ష్మి , కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లంబాడిలా నూతన జేఏసీ ఎన్నిక



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచ మండల కేంద్రంలో బంజారా భవన్లో జరిగిన బంజారా నాయకుల సమావేశంలో టౌన్,రూరల్ లంబాడిలా నూతన జేఏసీ ఎన్నుకోవడం జరిగింది. జేఏసీ చైర్మన్గా గూగులోత్ దేవిలాల్ నాయక్‌ను, వైస్ చైర్మన్ గా ధర్మసోత్ ఉపేందర్ నాయక్ ను,కన్వీనర్ గా గూగులోత్ కుశ నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఐ ఎన్ టి యూ సి నాయకులు బాలు నాయక్, రాము నాయక్, తులసిరామ్ నాయక్‌ను జెఏసి గౌరవ అధ్యక్షులు గా, కమిటీ సభ్యులుగా గిరి ప్రసాద్, పరమేష్ నాయక్,కుమార్ నాయక్, రాంబాబు నాయక్, శేఖర్ నాయక్ భద్రు నాయక్, భరత్ నాయక్, సురేష్నాయక్ నాయక్ ఎన్నికయారు. ఈ ఎన్నిక అనంతరం కార్యక్రమంలో వారు మాట్లాడుతూ లంబాడీల హక్కుల కోసం రాజులేని పోరాటాలు చేస్తామని ఎన్నుకోవడం పట్ల జాతికి ప్రత్యేకత ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఈనెల 14 న కొత్తగూడెం మార్కెట్ యర్డు నుండి పోస్ట్ ఆఫీస్ వరకు జరిగే లంబాడిలా ఆత్మ గౌరవ ర్యాలీలో ప్రతి బంజారా బిడ్డలు పాల్గొని బంజారాల ఐక్యతను చాటలని పిలుపునీచ్చారు. ఈకార్యక్రమంలో చందు నాయక్, నందిని, లింగ్యా నాయక్, ఎంపీటీసీ శంకర్, నగేష్, దీప్ సింగ్, పరమేష్ ధోనపల్లి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాద రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలి

### ఇల్లందు బార్ అసోసియేషన్ డిమాండ్



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** మేడ్చల్, ఖమ్మం బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులపై ఇటీవల కాలంలో వరుసగా జరుగుతున్న భౌతిక దాడులను నిరసిస్తూ వారికి ఇల్లందు బార్ అసోసియేషన్ న్యాయవాదులు సంఘీభావం తెలియజేశారు. ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తక్షణమే న్యాయవాద రక్షణచట్టం ఏర్పాటు చేయాలని న్యాయవాదులందరూ రెడ్ బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తక్షణమే స్పందించి న్యాయవాద చట్టాన్ని ఏర్పాటు చేయాలని, అంతేకాకుండా దాడులకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ జరిపి శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ఇలాంటిదాడులు పునరావృతం అయితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తికార్తిక్, సీనియర్ న్యాయవాదులు మల్లికార్జునరావు, గోపీనాథ్, బాలకృష్ణ, యాకయ్య, వెంకటనరసయ్య, పొన్నం అనిల్, టీ.మహేశ్వరరావు, సత్యప్రకాష్, జయప్రకాష్, సుధాకర్, రవికుమార్ నాయక్, నవీన్, ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్‌గా భూక్య భీముడు

### ఎండి.రజాక్ ను సన్మానించిన స్పోర్ట్స్ టీం, ఐఎన్టియుసి నాయకులు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కొత్తగూడెం ఏరియాలో 2025–26 సం"గాను స్పోర్ట్స్ కో–ఆర్డినేటర్ గా భూక్య భీముడును ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాలతో ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ మంగళవారం నియమించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూఆల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీలు కొత్తగూడెం ఏరియా నందు నిర్వహించే అవకాశం వచ్చినందుకు చాలా గర్వంగా ఉందన్నారు. సింగరేణి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనీ సింగరేణి వ్యాప్తంగా మంచి పేరు తీసుకురావాలని, అందరితో సమన్వయం పాటిస్తూ సింగరేణి సంస్థకు పథకాలు సాధించి పెట్టాలన్నారు. స్పోర్ట్స్ కోఆర్డినేటర్ భూక్యహాభీముడు మాట్లాడుతూ నాకు స్పోర్ట్స్ కోఆర్డినేటర్ గా అవకాశం కల్పించిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్‌కు ధన్యవాదాలు తెలియజేస్తూ వారికి శాలువాహాపూల బొకే తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే.గౌస్, ఫిట్ కార్యదర్శులు గోపు కుమారస్వామి, ఎండి.సత్తార్ పాషా, ఈ.మోహన్ రెడ్డి, సిహెచ్.సాగర్, మల్లికార్జున్, సెంట్రల్ కమిటీ మెంబర్ పోచం శ్రీనివాస్, నాయకులు కట్ట నరసింహారావు, లెనిన్ బాబు, సదానందం, రంగినేని వెంకటేశ్వ రరావు, దశరథ్, రవికుమార్, రామకృష్ణ, నాయకులు కార్యకర్తలు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ బస్తి పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవం

### ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) –** కొత్తగూడెం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు జిపిఎస్ హనుమాన్ బస్తి పాఠశాల ఆవరణలో సన్మాన కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి మధురవాణి చేతుల మీదుగా ప్రధానం చేశారు. అలాగే మంగళవారం తెలంగాణ భాషా దినోత్సవ సందర్భంగా అందరికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని ఉన్నత పాఠశాలల నుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా టి.తేజోన్నత రెడ్డి, ఏ.బాలాజీ, ఎం.నాగేశ్వరరావు, బి.వీరు ఎన్సిసి ఆఫీసర్, ఎంవి.శ్రీనివాసరావు, ఎం.బాబురావు, ప్రాథమిక పాఠశాలల నుండి కే.మంగ, ఎస్.కె.కాసిం పా, కే.లక్ష్మీ భ్రమరాంబ, ఏ.వాణి, బి.అరుణకుమారి, కె.ప్రిస్కిల్లా సుందరి, ఉత్తమ సిఆర్పిలుగా ఎం.అర్జున్, ఏ.నాగేష్ లను ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్కరించారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 10 , సెప్టెంబర్, 2025

## కాంట్రాక్టర్ శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) - ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల బలవన్మరణం చెందిన కాంట్రాక్టర్ గడిపర్తి శ్రీనివాస్ కుటుంబాన్ని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ హరిప్రియనాయక్ గడపర్తి శ్రీనివాస్ స్వగ్రామమైన మోట్లగూడెంకు వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. శ్రీనివాస్ ఆకస్మిక మృతిపట్ల తీవ్ర విచారణ వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ గడిపర్తి శ్రీనివాస్ భార్య రమణ, కుటుంబసభ్యులను ఓదార్చి, వారికి మనోధైర్యాన్ని అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పరామర్శించిన వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, 11వార్డు మాజీ కౌన్సిలర్ జెకె శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, ప్రధాన కార్యదర్శి కొక్కు సరిత, సోషల్ మీడియా విభాగ యువజన నాయకులు గిన్నారపు రాజేష్, సత్తాలహరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, కొంటూ రవికాంత్, పుందూరి లక్ష్మీనారాయణ, పట్టణ నాయకులు పాబోలు కిరణ్, సామల రవితేజ పాల్గొన్నారు.

## కారును "ఢీ " కొన్న ఆటో

**ప్రయాణికులకు స్వల్ప గాయాలు**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** - కారును వెనక నుండి ఆటో ఢీ కొట్టిన సంఘటన సోమవారం మండలంలో జరిగింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకోగా, అక్కడ ట్రాఫిక్ అంతరాయం ఏర్పడటంతో వెంటనే ప్రమాదానికి గురైన వాహనాలను రోడ్డు పక్కకు తీయించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు, ఇందుకు సంబంధించిన పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నంద తండా గ్రామ పంచాయతీ పరిధిలో గల పెట్రోల్ బంకు వద్ద ఖమ్మం నుండి కొత్తగూడెం వైపు వస్తున్న కారును అదే మార్గం గుండా వస్తున్న ఆటో కారు వెనక భాగంను ఢీ కొట్టడంతో కారు వెనక భాగం కొంతవరకు దెబ్బతిన్నగా, ఆటో ముందు భాగం దెబ్బతిన్నట్లు తెలిపారు. ఆటోలోని ఇద్దరు ప్రయాణికులను 108 ద్వారా స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అదృష్టవశాత్తు ఆటో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడని, అందరూ సురక్షితముగా ఉన్నారని తెలపడంతో, స్థానికులు ఊపిరిపించుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కవి వైతాళికుడు కాళోజీ



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్న్యూస్)- తెలుగు అక్షరాల దిగ్గజం, కవి వైతాళికుడు కాళోజీ నారాయణరావు అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు అన్నారు. కాళోజి జయంతిని పురస్కరించుకొని స్థానిక గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ భారతదేశానికి చెందిన ప్రసిద్ధ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ రాజకీయ కార్యకర్త. ఆయన సామాజిక మరియు సాహిత్య రంగాలలో చేసిన కృషికి ప్రసిద్ధి చెందాయని చెప్పారు. సాహిత్య, సామాజిక రంగాలలో ఆయన చేసిన అద్భుతమైన సేవకు 1992లో భారతదేశంలో రెండవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మవిభూషణ్తో సత్కరించబడిన కాళోజీ ఈ అవార్డుకు గొప్పతనాన్ని, ప్రత్యేకతను వస్తాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం కాళోజీ పుట్టినరోజు సెప్టెంబర్ 9ని తెలంగాణ భాషా దినోత్సవంగా సత్కరించింది. నేటితరం యువత కాలేజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని పలు రంగాల్లో రాణించాలని, మహిళలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు జి.మణి మృదుల గ్రంథాలయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పోటీపరీక్షదారులు, పాఠకులు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లి భారాన్ని తీర్చింది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

**కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**ఉపాధి హామీ కూలీలకు పారా, గడ్డపారల అందజేత**





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** - మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చెక్కులను అందించారు. 65 మంది లబ్ధిదారులకు రూ 65 లక్షల 7540 ల విలువ చేసే కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను రాందాస్ నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఇంటి పెళ్లిళ్లకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆర్థిక చేయూతనిచ్చి ఆదుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ పెద్దన్నగా బాధ్యతను నెరవేరుస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కూలీలకు పారా, గడ్డపార లను అందచేసారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, సీఐ శ్రీలక్ష్మి, ఎంపీఓ తులసిరామ్, ఏపీఎం రవికుమార్, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధన్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంగీలాల్ నాయక్, మండల నాయకులు సపావట్ నరేష్, మల్లెల నాగేశ్వరావు, వేల్పుల నరసింహారావు, లచ్చునాయక్, ఆర్కె నాయుడు, మెంతుల కృష్ణ, తోట శ్రీను, బోడా భాస్కర్, మాజీ సర్పంచ్ రోజా, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)** - మండలకేంద్రంలోని శ్రీ రామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్ , సైన్స్ కళాశాలలో ప్రజా కవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా కళాశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ సి. వనజ అధ్యక్షతన రిటైర్డ్ కామర్స్ లెక్చరర్ డాక్టర్ సి. కృష్ణయ్య ముఖ్య అతిథిగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. తెలుగు విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కాళోజీ స్ఫూర్తిని స్వీకరించి, తెలంగాణ యాసను పరిరక్షించడానికి అందరూ కృషి చేయాలన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కృష్ణయ్య మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసి నా గొడవ అంటూ ప్రజల గొడవను ఆవిష్కరించారని అన్నారు. కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి సత్కరించారు. కళాశాల విద్యార్థినీ విద్యార్థులు కాళోజీ కవితా పఠనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజన పరివర్తన కోసం

**ఆది కర్మయోగి అభియాన్ ప్రతిస్పందనాత్మక పాలన కార్యక్రమం**

**ఎంపీడీవో సునీల్ కుమార్**



**పినపాక,సూర్య (మేజర్ న్యూస్)**- గిరిజన పరివర్తన కోసం వ్యక్తులు, సంస్థలకు సాధికారత కల్పించడం ఆది కర్మయోగి అభియాన్ ప్రతిస్పందనాత్మక పాలన కార్యక్రమం లక్ష్యమని బీఎమ్మి మాధవరావు తెలిపారు. మంగళవారం పినపాక మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో, నోడల్ ఆఫీసర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్థాయి శిక్షణ అధికారులకు శిక్షణ కార్యక్రమము నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ ప్రోగ్రాం కొరకు ఎల్లంపల్లి, పోట్లపల్లి,సింగిరెడ్డి పల్లి,గడ్డం పల్లి పంచాయతీలు ఎంపిక అయ్యినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం ను ఐటిడిఏ ఏవో రాంబాబు సందర్శించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ వో హనుమంతు, రాంబాబు, సీసీ సాంబ శివ రావు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ భద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**సమాజము అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఉపాధ్యాయులది కీలక పాత్ర**

**ఎమ్మెల్యే కూనంనేని**



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**- బావి భారత పౌరులను తీర్చిదిద్దే కీలక బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా అయన హాజరై మాట్లాడుతూ సమాజము అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందాలి అంటే ఉపాధ్యాయులది కీలక పాత్ర అని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలలోని అంశాలతో పాటు సమాజంలో జరుగుతున్న అనేక మార్పుల పట్ల అవగాహన కల్పించాలని విలువలతో కూడిన విద్యను అందించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం ఉపాధ్యాయులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. రాష్ట్రంలోనే కొత్తగూడెం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది విద్యార్థులు చేరే విధంగా చూడాలని, పేద బడుగు వర్గాలకు చెందిన విద్యార్థులను ఉన్నత లక్ష్యం ఉండేవిధంగా విద్యార్థి దశ నుండి తీర్చిదిద్దాలన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం సభ్యులు షేక్ దస్తగిరి , కోనేరు నాగేశ్వరరావు, వర్ధనరావు మోహన్ రావు కూర శ్రీధర్ చెరుకు శ్రీనివాస్ శ్రీశైలం జయ కుమార్ జవహార్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేచే హోర్నెట్125, షైన్ 100 డిఎక్స్ నూతన బైకుల ఆవిష్కరణ





**సామాన్యులు తక్కువధరలో ఎక్కువ మైలేజ్ కలిగిన అధునాతన బైకులను సద్వినియోగం చేసుకోండి**

**పింగళి హెూండా షోరూం అధినేత పింగళి నరేష్**

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** ఇల్లందు పింగళి హెూండా షోరూం నందు హోర్నెట్ 125, షైన్100 డిఎక్స్ నూతన బైకులను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య, పింగళి హెూండా షోరూం అధినేత పింగళి నరేష్ తో కలిసి మంగళవారం ఉదయం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పింగళి హెూండా షోరూం అధినేత పింగళి నరేష్ మాట్లాడుతూ షైన్ 100 డిఎక్స్ బండి మధ్యతరగతి ప్రజలు, చిన్నకారు రైతులకు ఎక్కువ మైలేజ్ తక్కువ ధరతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. హోర్నెట్ 125సిసి మోనో సస్పెన్షన్, గోల్డెన్ ఫ్రంట్ ఫోర్క్, బ్లూటూత్ కనెక్టివిటీ, సింగిల్-ఛానల్ ఏబీఎస్, టీఎఫ్‌టీ కన్సోల్ లాంటి అధునాతన ఫీచర్లు యువతను ఆకట్టుకునేవిధంగా ఉన్నాయని తెలియజేశారు. అనంతరం షోరూం యజమాని పింగళి నరేష్ ను ఎమ్మెల్యే కనకయ్య వ్యాపారంలో రాణించి ప్రజాసేవలో ముందుండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ సురేష్, హేమంత్ ట్రాన్స్పోర్ట్ యజమాని చిట్టిబాబు, మడుగు సాంబమూర్తి, ఆర్యవైశ్య మండల అధ్యక్షులు పొద్దుటూరి నాగేశ్వరరావు, నర్సింహారావు, సదానందం, ధనుంజయ్, శ్రీరామ్ ఫైనాన్స్ మేనేజర్ బిల్లా, పగడాల చందు, మాధవ్, హరినాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు స్కిల్, హైలీ స్కిల్డ్ వేతనాలు అమలు చేయాలి

**జేఏసీ నేతలు భూక్యా రమేష్, గుడెల్లి యాకయ్య. డిమాండ్**



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)** - సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పనిని నైపుణ్యాన్ని బట్టి స్కిల్ వేతనాలు హైలీ స్కిల్డ్ వేతనాలు అమలు చేయాలని సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ప్రధాన కార్యాలయం వద్ద ధర్నా ను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ నేతలు భూక్యా రమేష్, గుడెల్లి యాకయ్యా మాట్లాడుతూ 2017 సంవత్సరంలో స్కిల్ పనులకు స్కిల్ వేతనాలు చెల్లించే విధంగా కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోట్ సింగరేణి యాజమాన్యానికి ఇచ్చినప్పటికీ సింగరేణిలో మాత్రం ఎందుకు అమలు చేయడం లేదని వారు ప్రశ్నించారు. పని నైపుణ్యంగా చేస్తూ అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భంలో వేతనాలు స్కిల్ వేతనాలు అందివ్వడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో సింగరేణి యాజమాన్యం సమాధానం చెప్పాలని వారు ప్రశ్నించారు. గత 11 సంవత్సరాల నుండి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికకుల పనిని పూర్తిగా పరిశీలన చేయకుండా ఆన్ స్కిల్ వేతనాలు అమలు చేస్తున్న పద్ధతి సరైంది కాదన్నారు సింగరేణి కాంటాక్ట్ కార్మికులు వర్క్ షాప్ లలో, లోడింగ్ అన్లోడింగ్, ఎలక్ట్రీషన్లు, ఫిట్టర్, మేషన్ ,హెల్పర్లు బెల్ట్ క్లీనింగ్, సెల్ పీకింగ్, వాటర్ సప్లై ప్లంబింగ్ తదితర స్కిల్ పనులు చేస్తూ నైపుణ్యం ఉన్నప్పటికీ కాంట్రాక్టు కార్మికులకు మాత్రం అన్ స్కిల్డ్,సెమి స్కిల్డ్ వేతనాలు మాత్రమే అందుతున్నాయన్నారు. వెంటనే వారి పనిని పరిశీలన చేసి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి స్కిల్ , హై స్కిల్ వేతనాలు అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జిఎం సివిల్ అధికారి కి జేఏసీ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు.స్పందించిన అధికారి సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు , స్కిల్డ్ వేతనాలు అమలు లో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సురం ఐలయ్య, గుగు లోత్ సక్రాం, ప్రమోద్, భాషబోయిన రవి, తాంద్ర అజయ్, భాస్కర్ ,విజయ్ రాజేష్ వివిధ. రంగాల్లో పని చేస్తున్న స్కిల్ కాంట్రాక్ట్ వర్కర్లందరూ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**మాజీ సర్పంచ్ రాములు కు కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే**



**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** మండలంలోని చింతల తండా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బూక్యా రాములు తన అనుచరులతో కలసి వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం కాళోజి నారాయణరావు జయంతి వేడుకల కార్యక్రమలో పాల్గొనేందుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సమక్షంలో రాములు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ లో చేరిన మాజీ సర్పంచ్ కు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదారంగా ఆహ్వానించారు.కాంగ్రెస్ పథకాలకు, మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్శితులై పార్టీలో చేరుతున్నట్లు భూక్యా రాములు చెప్పారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి. మండల అధ్యక్షుడు మంగీలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ

**పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**





**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్ )** కొత్తగూడెం క్లబ్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా అధ్యక్షతన జరిగిన సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పాల్గొని ఎమ్మెల్యే సూరవరం చిత్రపటానికి నివాళులార్పించారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ రెండు సార్లు ఎంపీగా విజయం సాధించినా సురవరం నిరాడంబరమైన జీవితాన్ని గడిపారన్నారు. ధనిక కుటుంబంలో జన్మించిన సురవరం పేదల పక్షాన నిలిచిన వామపక్ష యోధుడని, ఆయన జీవన శైలి సురవరం ఎంతో ఆదర్శమని, విద్యార్థి దశ నుంచే సురవరం సుధాకర్‌రెడ్డి ఉద్యమ బాట పట్టారన్నారు. అంచెలంచెలుగా ఎదిగి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి చేపట్టిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, మాలోత్ రాందాస్ నాయక్, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య లతో పాటుగా పలు పార్టీల నాయకులు, కొత్తగూడెం పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో ఆందోళన

- గిరిజనుల ప్రాణాలంటే అంత అలుసా?
- సి హెచ్ సి ఎదుట ధర్నా చేసిన గిరిజనులు
- మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి
- స్పందించని మిషన్ భగీరథ అధికారులు

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్) :** మిషన్ భగీరథ సంపులో పడి మృతి చెందిన మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ఇచ్చి వారికి న్యాయం చేయాలని కోరుతూ గిరిజన నాయకుడు ఇర్ప వసంత్ ఆధ్వర్యంలో చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రం ఎదుట మృతుల కుటుంబీకులు, ఉంజుపల్లి, లింగాపురంపాడు గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఘటన జరిగిన గంట తర్వాత మిషన్ భగీరథ అధికారులు,సంపు నిర్మాణ పనులు చేస్తున్న గుత్తేదారు మృతుల కుటుంబాలకు ఆర్థికంగా సహాయ పడతామని హామీ ఇచ్చారు. పోస్ట్ మార్టం జరిగిన తర్వాత వారు మాట మార్చడంతో ఆగ్రహించిన మృతుల కుటుంబీకులు ధర్నాకు దిగారు.వారిని స్థానిక సిఐ సముదాయించే ప్రయత్నం చేయగా గుత్తేదారు వచ్చి తమకు హామీ ఇచ్చేంతవరకూ తాము ఆందోళన విరమించబోమని గుత్తేదారు వచ్చి మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి పది లక్షల చొప్పున లిఖిత పూర్వక హామీ ఇచ్చేంతవరకూ తాము వెనక్కి తగ్గమని ఖరాఖండిగా తెలిపారు.మిషన్ భగీరథ అధికారులు మాత్రం ఒక్కొక్క కుటుంబానికి ఒక్కో ఉద్యోగం ఇస్తామని చెప్పి చేతులు దులుపుకుందాని చూసారు.అయితే మృతుల బంధువులు ససేమిరా అని ఆందోళన కొనసాగించారు.. దీంతో గిరిజనుల ప్రాణాలంటే అంత అలుసా అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. సమాచారం అందే సమయానికి గుత్తేదారు రాకపోవడంతో ఆందోళన కొనసాగించారు. ఇదే అవకాశాన్ని రాజకీయంగా ప్రతికరం తీర్చుకునేందుకు కొందరు చేసిన ప్రయత్నాలు మృతుల కుటుంబీకులు చెవికెక్కించుకోకుండా తమకు న్యాయం జరిగితే చాలని రాజకీయాల్లోకి తమను లాగవద్దని సున్నితంగా చెప్పారు



